


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక


విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 166 | ది. 4-9-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 166 | Date : 4-9-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |

# బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

- బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం
- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు
- పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన
- 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు



**అమరావతి,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

**స్థానిక సంస్థల స్వయం సమృద్ధే లక్ష్యంగా..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలి.' అన్నారు.

**ఆదాయాలు-బకాయిల లెక్కలు తేల్చండి: డిప్యూటీ సీఎం..** 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

**స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్-రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక..** ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతే కాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది.

# అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు

## -రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- టీడీపీ చాలామందికి అవకాశాలు కల్పించిందన్న రేవంత్ రెడ్డి
- అలాంటి పార్టీ ఈరోజు తెలంగాణలో సమస్య ఎదుర్కొంటోందన్న సీఎం
- ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుందన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదని, పూర్తిగా కనుమరుగవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ విషయంలో కేసీఆర్ అనుసరించిన వైఖరే బీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. "తెలుగుదేశం పార్టీ ఒక అద్భుతమైన పార్టీ. ఎందరికో అవకాశాలు కల్పించిన పార్టీ. కొందరు చేసిన కుట్రల వల్ల ఆ పార్టీ ఈ రోజు తెలంగాణలో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇన్ని దుర్మార్గాలకు పాల్పడిన మీరు (కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇక ఎలా మనుగడ సాగిస్తారు? ప్రకృతి ధర్మం అనేది ఉంటుంది. అది మిమ్మల్ని శిక్షిస్తుంది" అని అన్నారు. ఒకప్పుడు ఏ పార్టీని బతకనీయకుండా, ఎవరూ రాజకీయం చేయకూడదని అక్రమ కేసులు పెట్టిన వారు ఇప్పుడు వారిలో వారే తన్నుకు చస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. వారిని ఎవరూ కొట్టాల్సిన అవసరం లేదని, వారే ఒకరినొకరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విపరీతంగా అవినీతి సొమ్ము పోగుబడటంతో, పంపకాల విషయంలో కుటుంబ పంచాయతీ బయటపడిందని ఆయన అన్నారు.

# 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా తెలంగాణ

- హైదరాబాద్ లో జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం
- కొత్తగా 180 మందికి, రాబోయే రోజుల్లో 500 మందికి ఉపాధి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్‌మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారింది. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది. కొత్తగా ప్రారంభమైన ఈ జీసీసీ ద్వారా కొత్తగా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి ఈ జీసీసీ ఒక వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా తయారీ, విద్య, ఎఫ్ఎంసీజీ, రిటైల్ తదితర రంగాలకు సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఆపరేషన్ సేవలను అందిస్తుంది' అని తెలిపారు. 'జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గతేడాదిలో 70 జీసీసీలు హైదరాబాద్ లో ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 100 జీసీసీ లను కొత్తగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చెప్పారు. 'ఏఐ రంగంలో తెలంగాణను అగ్రగా మిగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని అభివృద్ధి చేయనున్నాం. ప్రపంచానికి ఏఐ నిపుణులను అందిం చేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. కార్యక్రమంలో జాగర్ సీఈఓ ఆండ్రూ రోస్కో, చీఫ్ డిజిటల్ & ఏఐ ఆఫీసర్ %-% డెవలెప్ మెంట్ గోపీనాథ్ పోలవరపు, చీఫ్ కస్టమర్ ఆఫీసర్ ట్రాయ్ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు స్వర్ణయుగం

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** మల్లన్నసాగర్, కొండపొచమ్మ సాగర్ లతో రాబోయే 50 ఏండ్ల హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చిన దార్శనికుడు కేసీఆర్ పై సిబిఐ విచారణ జరపడం సిగ్గుచేటు అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు. సిబిఐని మోడీ జేబు సంస్థ అని రాహుల్ విమర్శిస్తే, రేవంత్ దాన్ని ప్రశంసించడం కాంగ్రెస్ దౌర్భాగ్యస్థితికి నిదర్శనం అన్నారు. పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు ఇవాళ ఎర్రవల్లిలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు కూడా పదేళ్లలో కేసిఆర్ చేసినంత అభివృద్ధి చేయలేదన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ పచ్చబడుతుంటే కొంతమంది కళ్లు ఎర్రబడుతున్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు అనుక్షణం గుర్తు తెచ్చుకుంటుంటే ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీలు కక్షపూరితంగా అక్రమ కేసులతో కేసీఆర్ ను బద్నాం చేస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ఆగమాగమైందని, ప్రజలంతా కేసీఆర్ పాలననే తిరిగి కోరుకుంటున్నారని కేటీఆర్ చెప్పారు. కేవలం 21 నెలల కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు విసిగిపోయారని, ''కే సీ ఆ ర్ ఉన్నప్పుడే బాగుంది" అని ప్రతి ఒక్కరూ అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు హామీల జాతర, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. వ్యవసాయ సొసైటీల ముందు రైతులు చెప్పుల వరుసలు పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ కల్పించిందన్నారు. ఆనాటి దుర్భర రోజులను మళ్లీ తీసుకొస్తా అని చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను నిజాయితీగా మోసం చేశాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2014లో వ్యవసాయ దిగుబడుల్లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను, కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం చేసి దేశానికి అన్నం పెట్టే స్థాయికి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు కేటీఆర్. సముద్ర మట్టానికి 80 మీటర్ల ఎత్తున ఉన్న మేడిగడ్డ నుంచి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్‌కు రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించే అద్భుతమైన, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం అన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. రేవంత్ రెడ్డి తన మాటలతో, చేతలతో ముఖ్యమంత్రి పీఠానికి ఉన్న గౌరవాన్ని మంటగలుపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణను క్యాన్సర్, ఎయిడ్స్ రోగితో పోల్చడం, ఢిల్లీకి పోతే తనను చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తున్నారని అనడం, పేగులు మెడలో వేసుకుంటా లాంటి మాటలు మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయికి తగునా అని ప్రశ్నించారు.

**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E.P. No. 148/2022 in O.S. No. 98/2019

Between :

ఒల్లి మధుసూదనరావు ... D.Hr/వాది

మరియు

కాగిత కమలాకరరావు .... J. Dr/ప్రతివాది

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని ది. 29.09.2025న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడు కొన వచ్చును.

**షెడ్యూలు** : కృష్ణా జిల్లా, మచిలీపట్నం మండలం, పోతిరెడ్డి పాలెం గ్రామ పంచాయతీ పోతేపల్లి గ్రామంలోని R.S. నెం. 114/4C నందు గల య. 0.13 సెంట్లు మరియు R.S. నెం. 114/10 నందు గల య. 0.34 సెంట్లు. వెరశి మొత్తం య. 0.47 సెంట్లు లేక 0.190 హెక్టార్లు గల శేరీ పల్లం భూమికి హద్దులు :
తూర్పు : పిప్పళ్ళ వెంకటేశ్వరరావు గారి భూమి,
దక్షిణం : పిప్పళ్ళ వీర రాఘవయ్య గారి భూమి,
పడమర : కొనకళ్ళ రాములు గారి భూమి, ఉత్తరం : పంట కాలువ.

D.Hr కిమ్మత్తు : రూ. 2,00,000/-,
అమీనా కిమ్మత్తు : రూ. 5,00,000/-,
రిజిస్ట్రారు వారి కిమ్మత్తు : రూ. 8,46,000/-

**గమనిక** : మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయము నందు ది. 22.08.2005న డాక్యుమెంటు నెం. 3495/2005రు గిఫ్ట్ డీడుగా నమోదు అయినది. కావున లోబడ నవసరం లేదు.

(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)

**వేలం తేది : 29.09.2025**

**లంకిశెట్టి బాలాజీ**

D.Hr తరపున అడ్వకేట్, మచిలీపట్నం.

ది. 03.09.2025

**మహారాజశ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ**

**ఐ.ఎ. నెం. 683/2024**

**ఇన్**

**ఐ.పి. నెం. 83/2024**

బిట్వీన్ :

మద్దసాని మనోహర్ ... పిటిషనర్

మరియు

బోనిగళ్ళ సీనమ్మ, భర్త : హాజరత్తయ్య, డ్యూటీ పార్క్ బజారు, కంకిపాడు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

... రెస్పాండెంట్ నెం. 8

పై తెలిపిన పిటిషన్‌లో ప్రతివాది నెం. 8 అయిన మీరు కోర్టు నుండి ఎన్ని పర్యాయాలు నోటీసు పంపిననూ తీసుకోవటములేదు. కనుక మీ హాజరు నిమిత్తము తేది. 15-09-2025 ఉదయం 10-30 ని.లకు వాయిదా వేసినారు. ఆ తేదీన మీరు వ్యక్తిగతంగా కానీ, లేదా న్యాయవాది ద్వారా గాని, హాజరు అవ్వవలెను. లేని యెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.

**వాయిదా తేది : 15-09-2025**

**సమయము : ఉ. గం. 10-30 ని.లకు**

(బై కోర్టు ఆర్డర్)

**యన్. శ్యాంబాబు**

అడ్వకేటు

పకీరుగూడెం, లబ్బీపేట,
విజయవాడ - 10.
సెల్ నెం. 9948188504.

03-09-2025

**మహారాజశ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ**

**ఐ.పి. నెం. 83/2024**

బిట్వీన్ :

మద్దసాని మనోహర్ ... పిటిషనర్

మరియు

బోనిగళ్ళ సీనమ్మ, భర్త : హాజరత్తయ్య, డ్యూటీ పార్క్ బజారు, కంకిపాడు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

... రెస్పాండెంట్ నెం. 8

పై తెలిపిన పిటిషన్‌లో ప్రతివాది నెం. 8 అయిన మీరు కోర్టు నుండి ఎన్ని పర్యాయాలు నోటీసు పంపిననూ తీసుకోవటములేదు. కనుక మీ హాజరు నిమిత్తము తేది. 15-09-2025 ఉదయం 10-30 ని.లకు వాయిదా వేసినారు. ఆ తేదీన మీరు వ్యక్తిగతంగా కానీ, లేదా న్యాయవాది ద్వారా గాని, హాజరు అవ్వవలెను. లేని యెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.

**వాయిదా తేది : 15-09-2025**

**సమయము : ఉ. గం. 10-30 ని.లకు**

(బై కోర్టు ఆర్డర్)

**యన్. శ్యాంబాబు**

అడ్వకేటు

పకీరుగూడెం, లబ్బీపేట,
విజయవాడ - 10.
సెల్ నెం. 9948188504.

03-09-2025

## కనీసం ఒక యూరియా బస్తా అందించలేరా?...

# చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్



**తాడేపల్లి,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం... రైతులకు కనీసం ఒక యూరియా బస్తాను కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు యూరియా బస్తా కోసం రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో ఉల్లి, చీనీ, మినుము వంటి పంటల ధరలు కూడా పతనమై రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణ మని అన్నారు. రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ నడుస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రూ. 267లకే దొరకాల్సిన యూరియా బస్తాను ప్రైవేటు వ్యాపారులు అక్రమంగా నిల్వ చేసి, రూ. 200లు అదనంగా వసూలు చేస్తూ అమ్ముకుంటున్నారని తెలిపారు. అక్రమ నిల్వలపై ఎలాంటి తనిఖీలు లేవని, బాధ్యులపై చర్యలు శూన్యమని విమర్శించారు. ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలు, రైతు భరోసా కేంద్రాలకు సరైన కేటాయింపులు జరపకపోవడమే ఈ సంక్షోభానికి కారణమని ఆరోపించారు.

# విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్

## -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాహుల్ బొజ్జాలను మర్యాద పూర్వకంగా కలసిన సింగ్



**హైదరాబాద్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జెనరల్ కల్నల్ హార్పల్ సింగ్ సోమవారం విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ నిమిత్తం బుధ వారం రోజు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి అదిత్యా దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ లతో పాటు ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దృష్ట్యా ఆయనను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే. ముఖ్యంగా మూడు లక్షల ఎకరాలకు సాగు నీటితో పాటు ఫ్లోరోసిస్ బారిన పడిన నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ అనుభవాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఈ నియామకం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎస్.ఎల్.బి.సి పనులు పూర్తి చేసి త్వరితగతిన పూర్తి చేయాలని నియమించిన నేపధ్యంలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి తెనుంది.

## నేషనల్ స్పోర్ట్స్ డే విజేత శారదా విద్యాసంస్థల విద్యార్థిని మేధశ్రీ

● రూ. లక్ష బహుమతి ● అభినందించిన కాలేజీ యాజమాన్యం



**విజయవాడ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** తిరుపతిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి నేషనల్ స్పోర్ట్స్ డే- 2025 అమరావతి ఛాంపియన్షిప్ వాలీబాల్ పోటీల్లో శారద విద్యాసంస్థల జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఆర్ మేధశ్రీ ప్రధమ విజేతగా నిలిచింది. ఇందుకుగాను లక్ష రూపాయల నగదు బహుమతి లభించింది .ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని మొగల్రాజపురం లో ఉన్న శారదా విద్యాసంస్థల్లో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై శారదా దేవి మాట్లాడుతూ తమ విద్యార్థిని ఆర్ మేధశ్రీ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నేషనల్ స్పోర్ట్స్ డే లో వాలీబాల్ పోటీలలో నగదు బహుమతితో విజేతగా ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం గర్వంగా ఉందని అన్నారు. నగదు బహుమతి అనేది క్రీడాకారుల ఆర్థిక స్థితిని, మనోధైర్యాన్ని పెంచుతుందని అటు చదువుతోపాటు ఇటు ఆటలలో కూడా విద్యార్థులు ఆసక్తిని చూపించాలని వారు అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రథమ విజేతగా నిలవాలని వారు కోరారు. శారద విద్యాసంస్థల అడ్వైజర్ ఈ ఎస్ ఆర్ కె ప్రసాద్, కళాశాల జిఎం జివి రావు మాట్లాడుతూ విజేతగా నిలిచిన మేధశ్రీ రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయంగా కూడా ప్రథమ విజేతగా నిలుస్తుంది అనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యులు, కళాశాల యజమాన్యం గర్వించుకునే విధంగా చదువుతోపాటు క్రీడారంగంలో కూడా మంచి పేరు సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆటలతో మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని వారు పేర్కొన్నారు.

## 12 వేతన సవరణ కమీషన్ వెంటనే నియమించాలి ఫోర్టో

**విజయవాడ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** 12వ వేతన సవరణ కమీషన్ ని వెంటనే నియమించాలని ఫోర్టో ( ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్) రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా డిమాండ్ చేసింది. విశ్రాంతి న్యాయమూర్తి ని కమిషన్ చైర్మన్ గా నియమించాలని ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ,సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, గౌరవ అధ్యక్షులు వెంకట రెడ్డి, ముఖ్య సలహాదారులు బలివాడ ధనుంజయరావు, కో చైర్మన్లు బోనెల రమేష్, బృంద బాన్ డొలై, సోమరౌతు శ్రీనివాసరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు,పెద్దన్న, బీరప్ప, గాండ్లపర్తి శివానందరెడ్డి, మాగంటి శ్రీనివాసరావు, గరికపాటి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. రెండు సంవత్సరాల రెండు నెలలు గడిచిన ఇంతవరకు 12వ వేతన సవరణ పట్ల కృషి జరగకపోవడం శోచనీయంగా పేర్కొన్నారు. వేతన జీవులు పిఆర్సి కొరకు ఆశావాహంతో ఎదురు చూస్తున్నారని వివరించారు. ఇంతవరకు ఆ దిశగా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరాశ,నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నారని విశదీకరించారు. ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకొని వెంటనే 12వ వేతన సవరణ కమిషన్ ను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ ఎం డి చక్రవర్తి జన్మదినం సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో 4 వ తేదీ గురువారం హాస్పటల్ వద్ద మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మెడివ్యాలి డైరెక్టర్ డాక్టర్ పి. సుధా తెలిపారు. హస్పటల్స్ ఎం డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ లయన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా ఈ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంప్ ను విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, పారిశ్రామిక వేత్త , డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. సేవా భావంతో సమాజానికి ఆరోగ్య సేవలు అందించేందుకు ఈ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సుధా తెలిపారు. ఈ క్యాంప్ లో అవుట్ పేషెంట్ సర్వీసెస్ పూర్తిగా ఉచితమని, అలాగే ఎక్స్ రే సర్వీసెస్ 50 శాతం, లాబొరేటరీస్ పరీక్షలు 50 శాతం , ఫార్మసీ 10 శాతం తగ్గించనున్నట్లు తెలిపారు. మా ఎం డి, మరియు హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి దయామయమైన నాయకత్వాన్ని గౌరవించేందుకు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మీకు అందుబాటులో ఉంటారని ఈ మెగా మెడికల్ క్యాంప్ ను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుధా కోరారు.

## సబ్ జైలు పునర్ధనకు సహకరించండి



**తిరువూరు, సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం ఈ రోజు అమరావతి సచివాలయములో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మినిస్టర్వంగలపూడి .అనిత మర్యాదపూర్వకంగా కలిసిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ సందర్భముగా తిరువూరు లో గతములో పోలీసులు ఖైదీలను శిక్షాకాలములో ఉంచడానికి సబ్ జైలు ఉండేది అని ప్రస్తుతం అది శిధిలావస్థలో ఉండటం వలన ఖైదీలను నూజివీడుకు( ఏలూరు జిల్లా) పంపవలసి వస్తుంది అని తెలపడం జరిగినదిఅదే సబ్ జైలు ను తిరువూరులో మరల పునరుద్ధరిస్తే అటు పోలీస్ శాఖకు,న్యాయశాకకు సహకరించిన వారు అవుతారని తెలపడం జరిగినది.శాసన సభ్యులు వారి మాటలతో ఏకీభవించిన గౌరవ మంత్రివర్యులు వీలైనంత త్వరగా సబ్ జైలు తిరువూరులో ఏర్పాటు అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

## వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలకు విరాళాలు అందజేసిన లంక లితీష్

-మైలవరంలో నాలుగు విగ్రహాలకు రూ. 5వేలు చొప్పున విరాళాలు అందజేత





**మైలవరం,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ తన సొంత నిధుల నుంచి విరాళాలు అందజేశారు. మైలవరం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద,రాజాపేటలో ఉన్న వినాయకుడి మండపాల తో పాటు మరో రెండు మండపాలను లంక లితీష్ బుధవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు లితీష్ తెలిపారు.అనంతరం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో నాలుగు వినాయకుని విగ్రహాల మండపాలకు సంబంధించి ఆయా ఉత్సవ కమిటీ సభ్యులకు రూ. 5 వేలు చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, భక్తులు, విగ్రహ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## గత వారం రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

-చరవేగంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు



**నూజివీడు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు నేడు పట్టణంలో 25వ,వార్డు,అజరయ్య పేట,యానదుల వార్డుల్లో పర్యటించిన మంత్రివర్యుల సిబ్బంది,ఓ, ఎస్, డి, ఎన్ ప్రకాశరావు మరియు మున్సిపల్ సిబ్బంది. శానిటేషన్ పూర్తిగా పడక ఎక్కడి చెత్త అక్కడే వారానికి ఒక్కసారి కూడా మా ఏరియా చెత్త బళ్ళు రావడం లేదని, త్రాగునీటి కుళాయిల టేపుల లేకపోడంతో వృధాగా పోతున్న త్రాగునీరు. వారానికి ఒక్క రోజు మాత్రమే చెత్తబల్లు వస్తుందని పలువురు పిర్యాదు ఇవ్వగా త్వరలో అన్ని సమస్యలు తీరుస్తామన్న మున్సిపల్ సిబ్బంది.మురుగునీటి కాలువలు పూర్తిగా పూడిపోగా ప్రజలు ఆవేదన చెందారు.రెల్లువీధి లో చెత్త మొత్తం డ్రైనేజీలో పడవేయడంతో పూడిపోయి దోమలు, దుర్వాసన తద్వారా జ్వరాలు విపరీతంగా వస్తున్నాయని వేసినవారి పై చర్యలు తీసుకోవాలని పలువురు పిర్యాదు మేరకు చర్యలు చేపట్టిన సిబ్బంది. ఈ వార్డులో కొన్ని విద్యుత్ స్తంభాలు అవసరమని,మురుగునీటి కాలువ పూడిక మరియు వెడల్పు చేయాలని, యానాధుల వార్డులోని రోడ్ల సెంట్రల్లో ఒక డంపింగ్ యార్డులా తయారై దుర్వాసన ద్వారా జ్వరాలతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదులు రాగా మంత్రివర్యుల సిబ్బంది, మరియు మున్సిపల్ సిబ్బంది నోట్ చేసుకొని కొన్ని కొన్ని సమస్యలు ఈ రోజు పరిష్కరించి మిగిలినవి రెండు రోజుల్లో శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలియజేసిన సిబ్బంది. సచివాలయ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది ఇరువురు సమన్వయంతో పని చేసి పట్టణ సుబ్రతకు అభివృద్ధికి సహకరించాలని ఆదేశించిన అధికారులు.ఈ డ్రైవ్ లో మంత్రివర్యుల ఓ, ఎస్, డి, ప్రకాశరావు,సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయకుని ఆశీషులతో సుఖ సంతోషాలతో ఉండాలి..

● రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారది తనయుడు, తెలుగుదేశం యువనాయకులు, నితిన్ సాయి కన్స్ట్రక్షన్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ







**నూజివీడు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** ఘననాథుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని, విగ్నేశ్వరుని దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నితిన్ కృష్ణ అన్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా నూజివీడు పట్టణం సత్యన్నారాయణ దియేటర్ మరియు ఆర్, ఆర్, పేటలో వెంచివున్న శ్రీ శ్రీ శ్రీ మహా విగ్నేశ్వరుణ్ణి దర్శించుకున్న నితిన్ కృష్ణ మాట్లాడుతూ.పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని నితిన్ కృష్ణ పేర్కొన్నారు.విగ్నేశ్వరుని దయ రాష్ట్రం పై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలన్నారు. అది దేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజానీకం అంతా పాడి, పంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలు కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సి, ఎచ్, దుర్గాప్రసాద్, ప్రసాదు, అది,నాని, పి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస సదుపాయాలు కూడా లేని హనుమాన్ జంక్షన్ హెచ్ పి పెట్రోల్ బంక్









**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో పెట్రోల్ బంకుల నిర్వహణ ఘోరంగా తయారైంది. పెట్రోల్, డీజిల్ అమ్మడం మినహా వీటిల్లో కనీసం సదుపాయాలు కూడా ఉండవు. దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హనుమాన్ జంక్షన్ సరిహద్దులో ఉన్న హెచ్ పీ బంకులో తాగేందుకు మంచి నీరు కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇంకో పక్క టైర్లలో గాలి నింపే మెషిన్ ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఒకరోజు కూడా ఇక్కడ వాహనదారులకు టైర్లలో గాలి నింపడం లేదు. దీంతో ప్రజలు డబ్బులు వెచ్చించి ప్రైవేట్ దుకాణాల్లో గాలి నింపుకోవాలి. ఇక దూర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా బాత్రూమ్ లు ఉపయోగించుకునే అవకాశం కూడా లేదు. కేవలం చూసేందుకే అన్నట్లుగా ఈ బంకులో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కానీ ఇక్కడ ఏ ఒక్కటి ఉపయోగ పడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది కూడా తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కూడా ఏమీ పట్టించుకోక పోవడంతో యజమానులు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని, ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## తాడిపత్రిలో జరుగుతున్న సంఘటనలకు బాధ్యులు ఎవరు?

● ఇద్దరిని రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరణ చేయండి. ● టీడీపీ, వైస్సార్సీపీ, పార్టీ ల అధ్యక్షులకు డా. పోతుల నాగరాజు డిమాండ్. ● బలి అవుతున్నది ఎవరు? ● అసలు అక్కడ ప్రభుత్వం ఉంధా..! పోలీస్ లకే రక్షణ లేకపోతే ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ..? ● ముఖ్యమంత్రి , ప్రతిపక్ష పార్టీ నేత ప్రజలకు సమాధానం చెప్పండి.. ● రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు డిమాండ్.



**అనంతపురం,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అత్యంత వివాదాలకు, సమస్యలకు కేరఫ్ అడ్రస్ గా తాడిపత్రి నిలిచి పోయింది. కారణం ఇద్దరు మాజీ ఎమ్మెల్యే ల వ్యక్తి గత కక్ష ల వలన, రెండు కుటుంబాలకు ఉన్న ఫ్యాక్షన్ చరిత్ర వలన, ఇద్దరి రాజకీయ ఆధిపత్యం వలన, అక్కడ ఉన్న ఆర్థిక వనరుల మీద ఆధిపత్యం కోసం వీరు గత కొన్ని సంవత్సరాలనుండి రెండు ముఠా లుగా ఏర్పడి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ నా పేర్కొన్నారు. వీరికి రాష్ట్రము లో ఉన్న రాజకీయ పార్టీ ల అది నేతలు అన్ని రకాలుగా సహాయం చేస్తున్నారనీ, ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ అక్కడ సర్వం మేమే అనే విదంగా పాలనా చేస్తున్నారన్నారు. ఇక్కడ ఏ చట్టం పని చేయడం లేదనీ, అన్ని వ్యవస్థలను ఈ రెండు కుటుంబాలు గుప్పిట్లో పెట్టుకొని ఇష్టరాజ్యం పాలనా కోన సాగిస్తూ, ఒక అటవీకా రాజ్యం నడుపుతూ అధికారులను, ప్రజలను, పరిశ్రమ యాజమాన్యం ను, సాధారణ పౌరుల ను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. వీటిని పెంచి పోసిస్తూ పైసాచిక ఆనందం పొందుచున్న నాయకులు నాటకాలు ఆడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.వీరి ఉన్మాదం వలన పోలీస్ అధికారులు బలి అవుతున్నారనీ,జిల్లా స్థాయి అధికారులు ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీ కి తొత్తు లుగా పని చేస్తూ కింద స్థాయి అధికారులను వీరి స్వార్థ రాజకీయలకోసం తమ పోస్ట్ ల కోసం నోరు మెదపడము లేదన్నారు.మరి ఎన్ని రోజులు ఇలా అక్కడ శాంతి భద్రత లు ఎవరు కాపాడేది, అక్కడ ప్రజల కు రక్షణ ఎవరు కలిపించేది, అక్కడ పరిశ్రమలకు భద్రత ఎవరు ఇచ్చేది, లక్షలాది మంది కి ఉపాధి కలిపించే అవకాశాలు ఎన్నో తాడిపత్రి చుట్టూ పక్కల ఉన్నాయన్నారు, ఈ నీతి మాలిన రాజకీయ నాయకుల వలన రెండు కుటుంబాల ఆధిపత్య రాజకీయాల కోసం అందరిని ఇబ్బంది పెడుతున్నారన్నారు. అందుకే ముఖ్యమంత్రి అక్కడ శాంతి భద్రత లు కాపాడే బాధ్యత ను మీరు తీసుకొని ఆ ఇద్దరిని రాజకీయాల నుంచి శాశ్వతం గా బహిష్కరణ చేయండనీ నాగరాజు డిమాండ్ చేసారు. అక్కడ రెండు పార్టీ లు వేరే కుటుంబం కు సంబంధించిన వారికీ పార్టీ ల బాధ్యత అప్పగించి బీసీ, ఎస్సీ, మైనార్టీ అభ్యర్థులకు వచ్చే ఎన్ని కలలో టికెట్ కేటాయించి, అక్కడ అభివృద్ధి కి పెద్ద పీట వేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్.పి.ఎస్.) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులను డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ కు తిరుపతి న్యాయవాదులు




**తిరుపతి,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2 వరకు న్యూఢిల్లీ లో జరగనున్న జాతీయ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ కు నవ్యంధ్రా అడ్వొకేట్స్ క్రికెట్ అసోసియేషన్ కు చెందిన తిరుపతి న్యాయవాదులు ఏం.వి. మోహనరావు, టి.అనిల్ ఎంపికైన సందర్భంగా తిరుపతి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గొట్టి గజేంద్ర, కార్యదర్శి విద్యానంద రెడ్డి ఎంపికైన ఆటగాళ్లకు క్రికెట్ జెర్సీలను ఎన్.ఏ.ఏ.సి. ఎ. తరపున బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపిక కమిటీ సభ్యులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఏం.వి. మోహనరావు వరుసగా రెండు సార్లు జాతీయ న్యాయవాదుల క్రికెట్ టౌర్నమెంట్ కు ఎంపికకవడం, మరియు అతను తిరుపతి న్యాయవాది కావడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఎన్ ఏ ఏ సి ఏ పి.ఆర్.ఓ వై. షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ టౌర్నమెంట్ విధి విధానాలను ఆటగాళ్లకు వివరించి ఆంధ్రప్రదేశ్ టీం జాతియ టౌర్నమెంట్ లో విజయబావుటా ఎగురవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్, కార్యదర్శులు లతీశ్, నిరంజన్, ఉపాధ్యాక్ష్యులు నాగభూషణం పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నందిగామలో పోషకాహార వారోత్సవం



**పెడన,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐ సి డి ఎస్ )ఆధ్వర్యంలో బుధవారం నాడు పెడన మండలం నందిగామ పంచాయతీ లో జాతీయ పోషక వారోత్సవంలో భాగంగా కార్యక్రమం జరిగింది.గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ పరిధిలోని నందిగామ హరిజనవాడ దావోజిపాలెం అంగన్వాడీ కేంద్రాల కు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ పిట్ల కల్పవల్లి మాట్లాడుతూ గర్భిణీ లు బాలింతలు పసిపిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ఫలితం గురించి వివరించారు. పౌష్టికహారం వల్ల అనారోగ్యాలు దరి చేరవు అని అన్నారు. ఈసందర్భంగా ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి కోటేశ్వరమ్మ వెంకట్రావమ్మ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఆహ్వానం



**తిరువూరు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు పూజలం అందుకున్న గణనాథుడు రేపు ఉదయం గురువారం నాలుగో తారీఖు మా హాస్పటల్ నందు అన్నదాన కార్యక్రమం మరియు మూడు గంటలకు గణేష్ నిమజ్జనం ఊరేగింపు క మిత్రులందరూ అన్నదానం నిమర్జనం కార్యక్రమానికి హాజరవాలను కోరుతున్నాను మీ శ్రేయోభిలాషి మీ జయకృష్ణ హాస్పటల అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు ఎండి జనరల్ ఫిజీషియన్

## పునః ప్రారంభమైన వేదాద్రి ఎత్తిపోతల స్కీం మోటర్లు

● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే సౌమ్య, శ్రీరాం తాతయ్య లకు కృతజ్ఞతలు

● డి సి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్



**నందిగామ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ హయాములో మూలనబడ్డ వేదాద్రి ఎత్తిపోతల స్కీం డిసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ కృషితో తిరిగి ఉన్న ప్రారంభమైంది. బుధవారం డిసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ పట్టుదలతో చేసిన కృషికి ఫలితంగా వేదాద్రి ఎత్తిపోతల స్కీం మోటార్లు తిరిగి రన్నింగ్లోకి వచ్చాయి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని(చిన్ని) శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, శ్రీ రామ్ తాతయ్య సహకారంతో, అదేవిధంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ సహకారంతో గత ప్రభుత్వ హయాంలో మూలనబడిన ఎత్తిపోతల స్కీమ్ మోటారులను తిరిగి ప్రారంభించుకోవడం జరిగినదని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మనేని విక్రమ్ కుమార్,డబ్ల్యుయుఏ ప్రెసిడెంట్ మన్యం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 3 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ లోని ఓల్డ్ హాఫీజ్ పేట్ గ్రామంలో కుమ్మరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణపతి వద్ద నవరాత్రి ఉత్సవాల్లో గణనాథుడికి ఘనంగా పూజలు అందుకుంటున్న లడ్డును సందపేట సురేష్ 82,000 వేలకు,వేలం పాటలో దక్కించుకున్నారు,రెండవ లడ్డును సందపేట రమేష్ 56,000 వేలకు,వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం సభ్యులు పెంటయ్య,వెంకటేష్, మహేష్,బాబు ,శ్రీశైలం,సాయి,రవితేజ, జితేందర్,హర్షిత్,యాదగిరి,నరహరి ,క్రాంతి,బిక్షపతి నగేష్,అరుణ్,అచ్యుత్,గ్రామ వాసులు,మహిళలు, పిల్లలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు కోరిన విధంగా మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 3 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ జెమ్ మోటార్స్ పక్కన, గెలాక్సీ అపార్ట్మెంట్ దగ్గర 17.50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు,రాజా రాజేశ్వరి నగర్ సంతోష్ ధాబా వెనుక ఐదవ నెంబర్ వీధిలో,అవంతి అపార్ట్మెంట్స్ దగ్గర 19.50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు,రాజరాజేశ్వరి నగర్ ఓయూ కాలనీ మెయిన్ రోడ్డులో, అపోలో ఫార్మసీ దగ్గర 108 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు,గౌతమి ఎంక్లేవ్ దగ్గర,కొల్లా లగ్జారియా విల్లాస్ ఎదురుగా 105 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో బీటీ రోడ్లు వేయుటకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్,స్థానిక నాయకులు, కాలనీవాసులు,ప్రజలు, కార్యకర్తలు కలసి పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ,అన్ని విధాలుగా,కాలనీలను,బస్తీలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని, అదేవిధంగా ప్రతి చోటా కూడా మౌలిక వసతులు కల్పించుటకు తీవ్రంగా శ్రమిస్తున్నామని,ప్రజలు కోరుకునే విధంగా మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటుగా సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ,ఊట్ల దశరథ్,కాకి నిర్మల,షేక్ చాంద్ పాషా,రాజేష్ యాదవ్,నీరుడి గణేష్ ముదిరాజ్,ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్,ఇర్ఫాన్ పటేల్, శ్రీనివాస్ చౌదరి,బుడుగు తిరుపతిరెడ్డి,బసవరాజు,కృష్ణమోహన్ రెడ్డి,గోపి,శ్రీకాంత్, వెంకటేష్,కాకి అవినాష్,అభి అక్షయ్,మహమ్మద్ జమీల్, రవిశంకర్,అనిల్ కుమార్,టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడి సన్నిధిలోమహా అన్నదాన కార్యక్రమం





**తొర్రూరు సెప్టెంబర్3(వార్తా ప్రభ)** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొనసాగిస్తూ ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్నట్లు కమిటీ మెంబర్ పవన్ తెలిపారు.కాలనీవాసుల సహకారంతో విజయవంతంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో మహిళలు ప్రతిరోజూ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యం సమర్పిస్తున్నారు. గణనాథుడి ఆశీర్వాదంతో అందరూ సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేక్,సంజయ్,నవనీత్, రాజేష్,శివరామ్,కార్తీక్,బన్నీ,రామన్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన ఆర్జీకే గణనాథుడు.

● ఏడురోజుల పాటు గణనాథుడికి ఘనమైన పూజలు.. ● ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు.. ● కన్నుల పండగగా స్వామివారి శోభయాత్ర...





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3, (వార్తాప్రభ) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్,రాజీవ్ గృహకల్పా సముదాయంలోని 35,36,37,38 వ బ్లాక్ లకు సంబందించిన లబ్ధిదారులు గణేష్ ఉత్సవ కమిటీ (శ్రీ విఘ్నహర్త యూత్) ఆధ్వర్యంలో గల్లీలో గణేషుని మండపం ఏర్పాటు చేసి 12 అడుగుల భారీ వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఏడు రోజులపాటు ,భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో విగ్నేశ్వరునికి దూపదీప నైవేద్యాలతో విశిష్ట పూజలు నిర్వహించారు. ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతగానో అలరించారు. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు ఆదివారం గణపతి పూజ,శ్రీ లక్ష్మీ గణపతి హెూమం,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, 6వ రోజు సోమవారం వినాయక మండపం వద్ద అన్నప్రాసదా వితరణ కార్యక్రమం, 7వ రోజు మంగళవారం ఆఖరిరోజు కావడంతో కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడి మండపం వద్ద లంబోదరుడి నిమజ్జ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాల్లో కాలనీ ప్రజలు,భక్తులు,మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొని ఉట్టి కొట్టడం, కోలాటం లాంటి రకరకాల ఆటా-పాటలతో ఎంతగానో అలరించారు. అనంతరం కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డు వేలం పాటలో...36,వ బ్లాక్ కి సంబందించిన మాశెట్టి శ్రీధర్ మొదటి లడ్డూని రూ. 71 వెయ్యిలకు సొంతం చేసుకోగ, రెండవ లడ్డూని రూ. 50 వెయ్యిలకు రమావత్ ప్రసాద్ సొంతం చేసుకున్నాడు.అనంతరం స్వామివారి శోభాయాత్ర కన్నులపండుగగా జరిగింది.భక్తి శ్రద్దలతో, మేళా తాళాలతో, ఆడుతూ – పాడుతూ పురవీదులగుండా స్వామివారిని ఊరేగిస్తూ గంగమ్మ ఒడికి చేర్చారు. వెళ్ళిరా గణేశా – మళ్ళొచ్చే ఏడుకు మళ్ళిరా గణేశా... బై బై గణేశా... గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో స్వామివారిని గంగమ్మ వొడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి రామాచారి,కాలనీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి వనం శ్రీనివాస్, నాయకులు లక్ష్మన్, బాన్సాడ వెంకటేష్, యూత్ సభ్యులు చందు, లడ్డు,పవన్,మహేష్, బన్నీ,రామన్,ముజీబ్, మక్బూల్, విశ్వతేజ్ (మిట్టు), దివ్యతేజ్ (కిట్టు), రోహిత్,డానియేల్, పిలిప్,ఎజికేల్, మోక్షిత్ (అక్కి), అఖిల్ (నాని), సత్యం, శ్రీధర్,తిరుపతి,తిరుపతి రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభిపూర్ క్రిష్ణ**



**దుండిగల్ సెప్టెంబర్ 3, (వార్తాప్రభ) :** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బహదూర్పల్లి, గగిల్లాపూర్ తండా గ్రామాలలో పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నానని. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న అగర్వాల్ నారీ శక్తి పర్వం

**జయంతి వేడుకలకు కన్వీనర్ గా సీమా జైన్ నియామకం**
**ఆహ్వాన కమిటీ చైర్మన్ గా నరేందర్ గోయల్ నియామకం**





**హైదరాబాద్ : సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ తెలంగాణా ప్రతి సంవత్సరం నిర్వహించేలా ఈ సంవత్సరం కూడా మహారాజా శ్రీ అగ్రసేన్ మహారాజ్ 5149వ జయంతి మహోత్సవాన్ని రాబోయే 22 సెప్టెంబర్ 2025 న శంషాబాద్ జిల్లా క్లాసిక్ కన్వెన్షన్-3లో ఘనంగా నిర్వహించనున్నారు.దీనికి సంబంధించి అగర్వాల్ సమాజ్ తెలంగాణా వారు శ్రీ అగ్రసేన్ నారీ శక్తి పావ్ మహిళా ఉత్సవాన్ని 10 సెప్టెంబర్ 2025న సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.ఈ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం రాఘవ రత్న టవర్‌లోని సమాజ్ కార్యాలయంలో ఒక సమావేశం జరిగింది. ఇందులో అన్ని మహిళా శాఖల పదాధికారిణులు, నరేంద్ర కుమార్ గోయల్ తదితరులు పాల్గొని మహిళా ఉత్సవం గురించి సమగ్రంగా చర్చించి, ఏర్పాట్లను సమీక్షించారు.కాగా ఆహ్వాన కమిటీ చైర్మన్ గా నరేందర్ గోయల్ ను అనిరుధ్ గుప్తా నియమించారు.అగ్రసేన్ జయంతి ప్రధాన సంయోజకురాలు, సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్ కార్యక్రమాన్ని సమీక్షించారు. సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కల్చరల్ కమిటీకి ఋతు అగర్వాల్ ను చైర్మన్‌గా, డింపుల్ అగర్వాల్ రజని అగర్వాల్, ఆర్తి అగర్వాల్, అనూ కేడియాలను వైస్ చైర్మన్‌లుగా నియమించారు. డాక్టర్ సీమా జైన్ సమాజ్‌లోని అన్ని శాఖల పదాధికారిణులను ఉద్దేశించి, ఈ మహిళా ఉత్సవంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# డివిజన్ లో పలు వినాయక మండపాలను సందర్శించిన.పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ .





**కూకట్ పల్లి,సెప్టెంబర్ 3(వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, ఆస్బె స్టాస్ కాలనీ, హనుమాన్ నగర్,దీనబంధు కాలనీ,ప్రగతి నగర్ కాలనీల లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని పిఏసిచైర్మన్ గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంతరావు, సంజీవరెడ్డి, ఎల్లం నాయుడు, ఇబ్రహీం,మనోళ్ల విఠల్,ఏక్నాథ్ దున్గే,చిరుమర్తి రాజు,తిరుపతి రావు,వెంకటయ్య,నరసింహ చారి, అప్పారావు,లోహిత్,నాయకులు మరియు కార్యకర్తలు,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రత్యేక పూజలు నిర్వహించిన అంతయ్య గారి ప్రసాదరావు.



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 3(వార్తాప్రభ):** కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో అశోక్ యాదవ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అంతయ్య గారి ప్రసాదరావు. ఈ సందర్భంగా అంతయ్య గారి ప్రసాదరావు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సకల విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.

## ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం

***మండపం ప్రాంగణంలో మహిళలచే కుంకుమార్చన***



**కూకట్ పల్లి సెప్టెంబర్ 3(వార్తప్రభ):**వెంకటేశ్వర్ నగర్ లోని 35 బ్లాక్ వద్ద కొలువుదిరి విన్న భారీ గణనాథుని వద్ద బుధవారం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్థానిక మహిళలచే ప్రత్యేకంగా కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు ప్రధాన కార్యదర్శి గిన్నె ప్రవీణ్ సాగర్ కోశాధికారి కెపి కిషోర్ల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలకు హాజరైన వారిని చాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మంజుల స్రవంతి సునీత ప్రమీల శ్రీలత కవిత రజిని శివాని కావ్య చైతన్య అనిత అంజమ్మ అంబికా శ్రావణి మీనా తదితరులు పాల్గొన్నారు.

## యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారు

***టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం***
***గణపతి నవరాత్రులు పిల్లలను, యువతను సమైక్యంగా ఉంచే ఉత్సవాలు***





**కూకట్ పల్లి, సెప్టెంబర్3(వార్తాప్రభ):**వినాయక నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి, అల్లాపూర్ డివిజన్ లో పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాల్లో ప్రతిష్టించిన వినాయకుల మండపాలని సందర్శించి స్థానిక వాసులతో కలిసి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం గారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేశుని చతుర్థతి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాలల్లో అందరూ పాల్గొనడం. యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని అన్నారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నులు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాజు చారి, సత్యం, లక్ష్మీనారాయణ, యాదగిరి, అహ్మద్, బొల్లు శ్రీనివాస్, జగన్, పన్నాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ పులివెందుల ఆమెకు అప్పగించేస్తున్నారా ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 1955లో పులివెందుల నియోజకవర్గం ఏర్పాటు అయ్యాక వరసగా అక్కడ నుంచి రెండు సార్లు హ్యాట్రిక్ సక్సెస్ సాధించిన ఘనత దివంగత వైఎస్సార్ కే దక్కింది. ఆయన 1978, 1983, 1985లలో గెలిచి తొలి హ్యాట్రిక్ కొట్టారు. అలాగే 1999, 2004, 2009లలో సైతం మూడు సార్లు వరసగా గెలిచి రెండోసారి హ్యాట్రిక్ సక్సెస్ కొట్టారు. ఆయన తరువాత వైఎస్ జగన్ 2014, 2019, 2024లో వరసగా గెలిచి తొలి హ్యాట్రిక్ సక్సెస్ సాధించారు. ఆయన అక్కడ మరిన్ని సార్లు పోటీ చేసి గెలవాల్సి ఉంది కాబట్టి తండ్రి రికార్డు ని అధిగమిస్తారేమో చూడాల్సి ఉంది. అయితే పులివెందుల వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉంది. దానిని బద్దలు కొట్టాలని టీడీపీ కూటమి గట్టి ప్రయత్నాలే చేస్తోంది.తాజాగా జరిగిన పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలిచి వైసీపీకి గట్టి షాక్ ఇచ్చింది. అదే సమయంలో వైసీపీని మరింతగా దెబ్బ తీయాలని 2029 నాటికి అక్కడ టీడీపీ జెండా ఎగరేయాలని ఆరాటపడుతోంది. దాంతో పులివెందుల మునిసిపాలిటీ మీద కూడా ఫోకస్ పెట్టేసింది. ఈ నేపథ్యంలో జగన్ రిపేర్లు మొదలుపెట్టారు. పులివెందులకు తాజాగా వెళ్ళిన జగన్ అక్కడ పార్టీ నాయకులతో మాట్లాడారు, ప్రజా దర్బార్ ని నిర్వహించి అందరి సమస్యలు తెలుసుకున్నారు.ఇక జగన్ రాష్ట్ర స్థాయిలో వ్యవహారాలు చూసుకోవాల్సి ఉంది. దాంతో పులివెందుల బాధ్యతలు తన మాదిరిగా చూసే నమ్మకం అయిన వారి కోసం చూసి చివరికి ఆమెను ఎంపిక చేసుకున్నారు అని అంటున్నారు. ఆమె ఎవరో కాదు జగన్ సతీమణి వైఎస్ భారతి. ఆమె పులివెందులలో జగన్ లేని లోటుని తీరుస్తూ అక్కడ ప్రజలతో నేరుగా మమేకం అవుతారు అని అంటున్నారు. పులివెందుల ప్రజలకు వైఎస్ కుటుంబంతో మంచి భావోద్వేగమైన బంధం ఉంది. దానిని వైఎస్ వివేకానందరెడ్డి చక్కగా కొనసాగించారు ఆయన తరువాత వైఎస్ అవినాష్ రెడ్డి ఆ తరహాలో పని చేయలేక పోతున్నారు అని అంటున్నారు అది తాజాగా జరిగిన ఉప ఎన్నికల్లో ఓటమి ద్వారా రుజువు అయింది అని వైసీపీ అధినాయకత్వం గ్రహించి భారతినే నేరుగా రంగంలోకి దింపుతోంది అని అంటున్నారు.తాజాగా జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను భారతి స్వయంగా చూసుకున్నారు. పులివెందులలో ఆమె ప్రతీ కార్యకర్తను పలకరిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు దాంతో ఆమె పులివెందులలో జగన్ తరఫున పూర్తిగా రంగంలోకి దిగి బాధ్యతలు చూస్తారు అని అంటున్నారు. ఆమెకు ఇది కొత్త కూడా కాదు అని చెబుతున్నారు. ఆమె వైఎస్ జగన్ ఎన్నికల్లో పోటీ చేసినపుడు ఆయన తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. ఆమె అందరికీ అలా బాగా పరిచయం ఉన్న వారే కావడంతో పులివెందులలో ఆమెకు పార్టీ బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ పట్టు జారకుండా చూసుకోవడమే కాదు వైఎస్సార్ కుటుంబం ఎమోషన్ ని కంటిన్యూ చేయాలన్నది కూడా ఆలోచనగా ఉంది అని అంటున్నారు.ఇక కుప్పంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా అంతా తాను అయి కార్యకర్తలకు కలుస్తారు.

## పర్యావరణ పరిరక్షణలో విజయవాడ భేష్

**విజయవాడ సుందరంగా పరిశుభ్రంగా ఉంది**
**గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ, యు ఎన్ ఐ డి ఓ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన అంతర్జాతీయ బృందం ప్రశంసలు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణలో విజయవాడ భేష్ అని, విజయవాడ నగరం సుందరంగా, పరిశుభ్రంగా ఉందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ, యూనిడో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రామలింగేశ్వర నగర్ 20 ఎమ్ ఎల్ డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునరుద్ధరీకరణ, బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టను పురోగతిపై జి ఈ ఎఫ్, యు ఎన్ ఐ డి ఓ పరిశీలకుల బృందం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం ను బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు గదిలో కలిసి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కమిషనర్ ధ్యానచంద్ర జెఫ్, యునిడో నుంచి వచ్చిన అంతర్జాతీయ, జాతీయ పరిశీలకులు మరియు వారి బృందానికి ఈ ప్రాజెక్టు ద్వారా నగరంలోని కాలుష్యం తగ్గించేందుకు 14.93 కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, విజయవాడ నగర భౌగోళిక స్థితిగతులను, వారు ఆ నిధులతో మరియు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ4.93 రూపాయలతో చేపట్టిన ఎస్ టి పి, బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ పరిస్థితులను వివరించారు. రామలింగేశ్వర నగర్ లో 20 ఎమ్ ఎల్ డి, ఎస్ టి పి పునరుద్ధరి కరించడమే కాకుండా, అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దుర్వాసనను నియంత్రించేందుకు ఓడర్ కంట్రోల్ యూనిట్ ను ఏర్పాటు చేశారని, వాడుక నీటిని శుద్ధిచేసి, వాటిని ఉద్యానవనాల్లో, ఫుట్పాత్లు పరిశుభ్రపరచటంలో వాడుతున్నామని తద్వారా కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నామని వివరించారు.విజయవాడ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడం కోసం మరింత నిధులు అవసరమని, వారి ఆర్థిక సహాయంతో కేవలం వాడుక నీరు శుద్ధి చేయడమే కాకుండా, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షపు నీటి కాలువల డ్రైన్లు వంటివి నిర్మించేందుకు వారి సహాయ సహకారం అవసరమని తెలిపారు. వారి పరిశీలనలో విజయవాడ నగరపాలక సంస్థ వారు కాలుష్యం తగ్గించడానికి తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు, చర్యలు, ఇతర నగరాలకు ఆదర్శనీయంగా ఉన్నాయని, యూనిడో, జెఫ్ సహకారం కచ్చితంగా ఉంటుందని తెలిపారు. సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ఇన్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా భారతదేశంలో ఐదు పైలట్ నగరాలను ఎంపిక చేశారని, విజయవాడ తో పాటు గుంటూరు, మైసూర్, భోపాల్ మరియు జైపూర్ నగరాల్లో ఈ ప్రాజెక్టుని అమలు చేసారని, ప్రాజెక్ట్ ముగింపు కార్యక్రమం విజయవాడలో నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ అంతర్జాతీయ పరిశీలకుడు రోనాల్డ్ వంగ్, జాతీయ పరిశీలకుడు డాక్టర్ శ్రీనివాస్ ష్రాఫ్, యూనిడో సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ నందపాల్ సింగ్, యూనిడో నేషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దీపిక శ్రీపాద, విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, కే వెంకటేశ్వరరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పుట్టినరోజు సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం 48, 51 ,53 డివిజన్ల కార్పొరేటర్ల అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు గారు మరుపిళ్ళ రాజేష్ మహదేవ్ అప్పాజీ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్లోని రాజా హై స్కూల్ వద్ద అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు ,జనసేన పార్టీ నాయకులు ఎస్ ఎన్ మూర్తి , జైన్ సేవాదళ్ సభ్యులు, చింతలపూడి సత్యనారాయణ పాల్గొని వారి చేతుల మీదుగా. జన సైనికులు చేతుల మీదుగా గత విద్యా సంవత్సరంలో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. అనంతరం మూడు డివిజన్లోని శానిటరీ సిబ్బందిని సత్కరించి వారికి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. అలాగే నాయి బ్రాహ్మణ సోదరులకి 30 షాపులు వాళ్లకి అవసరమైన సెలూన్ కిట్లను అందించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని ఘనంగా నిర్వహించడం,ప్రజా హిత కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని స్థానికులు కొనియాడారు.

# మద్యం మత్తులో ఒక కానిస్టేబుల్ మహిళలతో గొడవ

- విధినిర్వహణలో ఉన్న మరో కానిస్టేబుల్ ఆదే మహిళా అమర్యాదగా ప్రవర్తన
- ఇద్దరు కానిస్టేబుళ్లనూ సస్పెండ్ చేసిన పోలీసు కమిషనర్

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శాంతిభద్రతల పర్యవేక్షణ, సంరక్షణ చెయ్యాల్సిన ఇద్దరు కానిస్టేబుళ్ళు తమ విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించగా సస్పెండ్ కి గురయ్యారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహన చోదకులతో ఇంకా ఇంకా ఊదు ఊదు అంటూ బ్రీతింగ్ ఎన్లైజర్ తో ఊదించే స్థాయిలో ఉన్న ఓ కానిస్టేబుల్ మద్యం మత్తులో మహిళతో గొడవకు దిగడం...గొడవ సర్దుబాటు చెయ్యాల్సిన బాధ్యత విస్మరించి అదే మహిళ పట్ల అమర్యాదగా ప్రవర్తించిన మరో కానిస్టేబుల్ ఇద్దరూ సమాజంలో పోలీసులు గౌరవాన్ని దిగజార్చడం పట్ల సి పి సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు కానిస్టేబుళ్లను నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సస్పెండ్ చేశారు.నాల్గవ ట్రాఫిక్ కానిస్టేబుల్ పి.సి. 2702 శ్రీనివాస నాయక్ మద్యం సేవించి యూనిఫామ్ లోనే మహిళతో గొడవ పడుతుండగా అదే మహిళతో బీటు డ్యూటీలో ఉన్న అజిత్ సింగ్ నగర్ పి.సి. 2437. కోటేశ్వర రావు అమర్యాదగా ప్రవర్తించిన క్రమంలో ఇద్దరు కానిస్టేబుల్స్ గొడవ పడి క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తించినందుకు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం జరిగింది. సి పీ ఇలా ఇద్దరిపై సస్పెండ్ వేటు వేయడంతో నగర పోలీసుల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

# విజయవాడ మహిళా ఉద్యమ చరిత్రలో చలసాని రత్నకుమారి ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం

**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మహిళా సమాఖ్య నాయకురాలు నగర సిపిఐ మాజీ కార్యదర్శి కామ్రేడ్ చలసాని వెంకటరత్నం సతీమణి మాజీ కార్పొరేటర్ కామ్రేడ్ చలసాని రత్నకుమారి 18 వ వర్ధంతి కార్యకమం నగర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ పేటలోని దాసరి భవన్,మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొలుత నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి,పంచదార్ల దుర్గాంబలు కామ్రేడ్ రత్నకుమారి చిత్ర పటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ కామ్రేడ్ రత్నకుమారి తన భర్త విజయవాడ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినటువంటి చలసాని వెంకటరత్నం స్ఫూర్తితో అనునిత్యం అయన అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారు. ఆమె కార్పొరేటర్ గా ప్రాతినిధ్యం వహించిన గాంధీనగర్ పరిసర ప్రాంతాల అభివృదిలో చెరగని ముద్ర వేశారు నిరంతంరం ప్రజా శ్రేయస్సు కోసం తపించిన ఆమె తన పదవికే వన్నె తెచ్చారనడంలో ఎటువంటి సందేహములేదు. విజయవాడ నగర మహిళా సమాఖ్య ఉద్యమాలలో కామ్రేడ్ రత్నకుమారి పాత్ర ఎంతో కీలకమైనదని,ఆనాడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై జరిగిన పోరాటాలలో ఎంతో స్ఫూర్తిదాయకమైన పాత్రపోషించారు.ముఖ్యంగా ఆనాటి మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ చంద్ర రాజకుమారి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తముగా జరిగిన సంపూర్ణ మద్యపాన నిషేధం ఉద్యమంలో భాగంగా నగరంలో జరిగిన అనేక పోరాటాలలో ఆమె చూపిన తెగువ,ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె నిబద్ధత నేటి తరానికి మార్గదర్శి వంటిది అని, ఆమె లేని లోటు మహిళా సమాఖ్య ఉద్యమానికే కాక ఎల్లపుడు పేద ప్రజల కోసం పరితపించే కమ్యూనిస్టు ఉద్యమానిది అటువంటి వారి అడుగు జడలలో నడవడమే మనము ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యాక్రమం లో మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గ, డి.రమణమ్మ, నక్క రాజ్యలక్ష్మి, డి.పుష్ప, బి.శాంత, ఎన్.భాగ్యలక్ష్మి, తౌడమ్మ, అండామని నాగమణి, నాగూర్ బి, భవన సుందరి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ జరగకుండా నిరోధించిన బ్యాంకు అధికారి, సిబ్బందిని సత్కరించిన నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు స్వీయ పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలను అరికట్టే దిశగా అడుగులు వేస్తున్న విషయం తెల్సిందే. ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బృహత్తర ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీనిలో బాగంగా పోలీస్ కమీషనర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నందు కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కష్టమర్లను భయభ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆపరాద రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్ఫర్ చేయాలనీ బాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుందని గతంలో పలుమార్లు హెచ్చరించారు. ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేయడం జరిగింది.ఈ నేపథ్యంలో కె.డి.సి.సి. బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి చలసాని పూర్ణ చంద్ర రావు (74)ను డిజిటల్ అరెస్టు పేరుతో 72 గంటలు పాటు వేధించారు. వారి ఒత్తిడికి భయపడి విశ్రాంత ఉద్యోగి కె డి సి సీ బ్యాంకు విజయవాడ బ్రాంచ్ లో గల తన డిపాజిట్లను రద్దు చేసుకుని రూ. 12 లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేయాలని బ్యాంక్ సిబ్బందిని కోరగా వారు వెంటనే సదరు బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ అయిన ఎ. రమ్య కృష్ణ కి అనుమానం వచ్చి సదరు వ్యక్తికి పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలిని చదివి వినిపించి నచ్చ జెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గుణరామ్ కి విషయం చెప్పగా వెంటనే సి.ఐ ఆ బ్యాంకు కు చేరుకుని సదరు విశ్రాంత ఉద్యోగికి నచ్చ జెప్పి అవగాహన కల్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో బ్యాంకు అధికారులు సత్వరమే స్పందించి ఒక నేరం జరుగకుండా చేసిన విజయవాడ కె.డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ ఎ. రమ్య కృష్ణని, బ్యాంకు సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సైబర్ నేరాలు జరగకుండా ఉండాలంటే బ్యాంక్ అధికారుల సహకారం ఎంతో అవసరం అని, ఈ విధంగా ప్రతి బ్యాంకు అధికారి తన బ్యాంకు కంగారుగా వచ్చిన వ్యక్తులు తమ ఖాతాల నుండి వేరొకరి కరెంటు ఖాతాలకు అధిక మొత్తంలో డబ్బులు పంపిస్తున్న సమయంలో పోలీసు వారిచ్చిన ప్రశ్నావళిని చదివి వినిపించడం ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ బాగస్వాములు కావాలని, భవిష్యత్తులో మరెవ్వరూ ఇలా మోసపోకుండా బ్యాంకు అధికారులు అందరూ పైన తెలిపిన విధంగా పోలీస్ వారితో సమన్వయంగా ఉంటూ ఇటువంటి సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలని కోరారు.

# దోమల నిర్మూలనకు డ్రోన్ తో ఎమెల్ ఆయిల్ స్ప్రే



**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.యం. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వాంబే కాలనీ, రైల్వే ల్యాండ్ లో నిల్వ ఉన్న వర్షపు నీటిని చూసి వెంటనే డ్రోన్ తో స్ప్రే చేయాలని ఆదేశించారు. ఆదేశాలను అనుసరిస్తూ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు ఆధ్వర్యంలో, బయాలజీస్ కామేశ్వరరావు వారి బృందాన్ని తో బాంబే కాలనీలోని రైల్వే ల్యాండ్ లో ఉన్న వర్షపు నీటిలో నిల్వలలో దోమలను నియంత్రించేందుకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ ని స్ప్రే చేశారు.

## లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం విద్యాధరపురం వంగవీటి మోహనరంగా సెంటర్ వద్ద జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ముఖ్య అతిథిగా పాల్గొని జనసేనాని పవన్ కళ్యాణ్ పేరుతో ఏర్పాటు చేసిన భారీ కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కృష్ణ పెన్నా మహిళ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, జనసేన స్థానిక నాయకులు సిరిపురం జోషికిరణ్, పెద్దిరెడ్ల సతీష్, సంకాబత్తుల దుర్గారావు, మునుకొండ పాపారావు, సలుగు నాని, అడ్డగర్ల రమణ, కనిశెట్టి గొల్లారావు, రెడ్డిపల్లి అనిత, నల్లబెల్లి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

**గొలగాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవానిపురం లోని ఎస్ కే సీ వి అనాధ బాల విద్యార్థుల ఆశ్రమం లో........**

## జనసేనాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రవాసాంధ్రులు బిజెపి నాయకులు గొలగాని రవికృష్ణ వారి గొలగాని చారిటబుల్ ట్రస్ట్ (జి సి టి) ద్వారా విజయవాడ భవానిపురం లోని ఎస్ కే సి వి ట్రస్ట్ లో అనాథ బాల విద్యార్థుల ఆశ్రమంలో జనసేనాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు చిన్నారులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, మెగా అభిమానులు పాల్గొన్నారు. విజయవాడ చిరంజీవి యువత అధ్యక్షులు కటిక రాకేష్ నాథ్ చేతుల మీదుగా ట్రస్ట్ లో అనాథ బాల విద్యార్థుల కోసం అన్నదానం జరిపారు, పవన్ కళ్యాణ్ గారి బర్త్డే కేకును కట్ చేసి వారికి తినిపించారు, మరియు వారికి అవసరమైన పుస్తకాలను పెన్నులను, బ్రెడ్, పండ్లను అందజేశారు.


## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో అన్నదానంకు విరాళాలు అందజేత





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి భక్తులు బుధవారం వేర్వేరుగా విరాళాలు అందజేశారు. విశ్వశ్రీ ప్రాజెక్ట్స్ మరియు ఆరో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని చింత శివ రామకృష్ణ, కానూరు, విజయవాడ వారు రూ. 1,00,116/- చెక్ ద్వారా అన్నదానానికి విరాళం అందించారు. ఈ విరాళానికి ఆలయంలో దాతల కేటగిరీ దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం చేశారు. అలాగే, శ్రీ అమ్మవారి ఫోటో, లడ్డు మొదలైన వాటిని అందజేయడం జరిగింది.ఇదిలావుండగా రూ 2,00,000/- లను శ్రీ సర్వ కృష్ణ మోహన్ ప్రసాద్ ఆజాద్ రోడ్,మచిలీపట్నం- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరపున అన్నదానం కోసం ?2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే) డి.డి. రూపంలో విరాళం అందించిన శ్రీ సర్వ కృష్ణ మోహన్ ప్రసాద్ దంపతులకు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక దర్శనం కల్పించి, అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న ""సంక్రాంతికి వస్తున్నాం బుల్లి రాజు""



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని""సంక్రాంతికి వస్తున్నాం"" సినిమా నటుడు బుల్లిరాజు బుధవారం సాయంత్రం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . అసలు పేరు బీమాల రేవంత్ పవన్ సాయి సుభాష్ (చిత్రం సంక్రాంతికి వస్తున్నాం) నటులు బుల్లి రాజు తల్లిదండ్రులు పేర్లు శ్రీనివాసరావు ,దేవి దంపతులు బుల్లి రాజు సిస్టర్ ఆశ్రిత నైణి ...భీమవరం పశ్చిమగోదావరి జిల్లా వారి స్వగ్రామం .బుల్లి రాజు ఈరోజు కార్యనిర్వాహణాధికారి వారిని కలిసి తదుపరిచిత్రం మెగాస్టార్ చిరంజీవి తో నటించే చిత్రం తాలూకా అనుభవాల్ని పంచుకున్నారు.

## డ్రగ్స్ వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు.- మహిళా ఎస్సై మాణిక్యం.



**మచిలీపట్నం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్స్ వద్దు- బంగారు భవిష్యత్తు ముద్దు" అంటూ విద్యార్థులకు అవగాహన కల్పించిన శక్తి టీం ,ఈగల్ టీం సిబ్బంది. బుధవారం మచిలీపట్నం లోని గ్రేస్ నర్సింగ్ కాలేజీలో, ఈగల్ క్లబ్స్ ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు %-% మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది" అనే అవగాహన కార్యక్రమంను కృష్ణాజిల్లా పోలీసుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ పేట మహిళ ఎస్సై మాణిక్యం విద్యార్థినులకు డ్రగ్స్, పొగాకు పదార్థాల వాడకం వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు, కుటుంబ సమస్యలు, భవిష్యత్తు పై ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు. చట్టంలోని శిక్షలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం లేదా సహాయం కోసం ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ - 1972 కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం , బందరు తాలూకా పోలీస్ స్టేషన్ మల్లికాసులు , కాలేజ్ కరస్పాండెంట్ సరస్వతి , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో సోషల్ మీడియా అండ్ పోక్సో చట్టంపై అవగాహన సదస్సు





**గన్నవరం, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక విద్యానగర్లో ఉన్న నారాయణ పాఠశాలలో ఈరోజు సోషల్ మీడియా మరియు ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు మరియు సైబర్ క్రైమ్ గురించి గన్నవరం ఎస్సై శ్రీధర్ ట్రైనింగ్ ఎస్ఐ సుభాషిణి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు చక్కటి అవగాహన కలిగించారు. అంతేకాకుండా సమాజంలో విద్యార్థి స్థాయి నుంచి మంచి నడవడికతో ఉంటే వాళ్ల భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థిని విద్యార్థులకు చక్కని మార్గదర్శకాలు నిర్దేశిస్తూ ఉన్నతమైన వ్యక్తిత్వం ఎలా నిర్మించుకోవాలో విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా నేటి కాలంలో సోషల్ మీడియా వాట్సాప్ ఇన్ స్టాగ్రామ్ ,ఫేస్బుక్, ట్విట్టర్ , చాటింగ్వాటిల్లో వస్తున్నటువంటి ఫ్రెండ్ రిక్వెస్ట్, అన్నోన్ నంబర్స్ నుంచి వస్తున్నటువంటి కాల్స్, ఓటిపిల గురించి , డ్రగ్స్ గురించి మరియు లైసెన్స్ లేకుండా చిన్నపిల్లలు విద్యార్థులు బైక్ రైడింగ్ చేయడం వలన నష్టాలు .ఈ విషయాలన్నిటి పైన విద్యార్థులకు తగిన అవగాహన కలుగ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ భాషా , పాఠశాల ఏజీఎం సత్తిరెడ్డి, నవీన, వైస్ ప్రిన్సిపల్ శిరీష, ఏ కేసు వైస్ ప్రిన్సిపల్ అనూష, ఏవో ప్రసాద్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారం లోపిస్తే ఆనారోగ్య సమస్యలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):** నిమ్రా ఫార్మసి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలు భాగంగా గాజులపేటలోని అనాధాశ్రయంలో చిన్నారులకు పోషక ఆహారం అందించారు. కళాశాల 3 వ సంవత్సరం బి ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు పోషక పదార్ధా పంపిణీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మనం తినే ఆహారంలో ప్రోటీన్, ఫైబర్స్, కార్బోహైడ్రేట్స్ చాలా ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం ప్రిన్సిపాల్ పాల్గొని నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కి మరియు మేనేజ్మెంట్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సూచించారు. కొండపల్లి శివకృష్ణ థియేటర్ వద్ద డ్రెయినేజీని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని, మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ మోష్మి గినియా తదితరులు ఉన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**- ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్**

**-పోలీసు తనిఖీల్లో పట్టుబడిన మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** మైనర్ల డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షిత ప్రయాణానికి ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇబ్రహీంపట్నంలో మైనర్ డ్రైవింగ్ పై బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కొండపల్లి ఖిల్లా, వాటర్ ఫాల్స్, బటర్ ఫ్లై పార్కు ను వీక్షించడానికి మైనర్లు లైసెన్స్ లేకుండా, హెల్మెట్ వినియోగించకుండా, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ పరిస్థితులను అరికట్టేందుకు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు నిమ్రా కళాశాల క్రాసింగ్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సీఐ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత పై అవగాహన పెంపొందించడం, ప్రమాదాలు తగ్గించడం పోలీసుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీసీసీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.





**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 3( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమాలు సెంటర్ లోని పీసీసీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన మహా అన్నదాన కార్యక్రమం,గణేష్ విగ్రహం దాత మరియు అన్నదానాని కై 60,000/- వేల రూపాయలు సరుకులు ఇచ్చిన దాత నలబోతుల నాగబాబు చేతుల మీదగా రిబ్బన్ కట్ చేయించి, ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం స్వామివారి మండపం వద్ద మహిళలు వెలిగించిన దీపాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పిసిసి గణేష్ ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.

## బ్లాక్ ఫారెస్ట్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది - తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష యాదవ్





**తిరుపతి : సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వి.యస్.ఆర్ క్రియేషన్స్ పథకంపై త్వరలో ప్రారంభం కానున్న సస్పెన్స్ కమర్షియల్ థ్రిల్లర్ బ్లాక్ ఫారెస్ట్ మూవీ స్క్రిప్ట్ పూజ కార్యక్రమం బుధవారం పుత్తూరు బైపాస్ రోడ్డు అంజారమ్మ కణం లో అంజారమ్మ దేవాలయం అమ్మవారి సన్నిధానంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా క్లాప్ కొట్టి, టీమ్ సభ్యులను, ఆర్టిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్మాత వి.యస్. రెడ్డి, సినిమా దర్శకుడు అనురాగ్ శివ, లీడ్ రోల్ ఆర్టిస్టులు శ్రావణి, తన్సియా, శ్రీలీల,సందీప్ లు పాల్గొన్నారు.మేయర్ మాట్లాడుతూ బ్లాక్ ఫారెస్ట్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టు అవుతుందని, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలో ఈ జోనర్ ఎవరు టచ్ చేయలేరని తెలియజేశారు. ఈ సినిమా ద్వారా దర్శకుడు అనురాగ శివ పెద్ద డైరెక్టర్ అవ్వాలని తెలిపారు. ఈ సినిమా ద్వారా నిర్మాత వి.యస్.రెడ్డి మంచి లాభాలు, మంచి సినిమాలు రావాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాం.నిర్మాత మాట్లాడుతూ ఈ సినిమా షెడ్యూల్ త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. మా సినిమాకు తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రమేష్, తులసి యాదవ్, గంగాధర్ బాబు, హేమా రెడ్డి, వెంకటేశ్వర్లు, యువరాజ్ యాదవ్, సురేంద్ర, దిలీప్, చైతన్య రాజు,పి.వి.రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ అక్షర ప్రబోధం



వీడరాదు ధర్మము
చెదరరాదు ధ్యేయము
సునామీలు వచ్చినా
తలక్రిందులు చేసినా
తప్పరాదు న్యాయము
పనికిరాదు స్వార్థము
దైనందిన జీవితాన
కల్గియుండు శాంతము
వ్యర్థమైన వాదము
తెచ్చిపెట్టు నష్టము
ఆదిలోన వదిలితే
ఎంతైనా లాభము
పెట్టరాదు కష్టము
కన్నవారి మహిలో
తేవాలోయ్! మోదము
గుప్పెడంత మదిలో

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

**పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ తో విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరిగింది**

**విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో భేటీలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొ. మైఖేల్ క్రెమర్**

**అమరావతి: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త, యూనివర్సిటీ ఆఫ్ చికాగో ప్రొఫెసర్ మైఖేల్ క్రెమర్ ప్రశంసించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన సమావేశమయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో బృందం నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ సామర్థ్యం పెరిగిందని వివరించారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పి ఎ యల్) కార్యక్రమాన్ని ఉపయోగించిన విద్యార్థులు కేవలం 17 నెలల్లోనే పాఠశాలల విద్యార్థుల కంటే 2.25 రెట్లు అభ్యసన పురోగతిని సాధించారని వివరించారు.



## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి.

**మచిలీపట్నం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం 216 జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై బుధవారం గుర్తుతెలియని వాహనం గుంతన శ్యామ్ అనే వృద్ధుని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన వృద్ధుడు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడు గంటలమ్మ పాలెం కు చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు.

## మిర్యాలవారి విధిలో కనువిందు చేసిన వాసుదేవ కోలాటం నృత్యం



**మచిలీపట్నం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం రాజుపేట మిర్యాలవారి విధిలో ఓలేటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద బందరు కు చెందిన వాసుదేవ కోలాటం నృత్యం చూపరులకు ఏంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఓలేటీ చంద్రశేఖరావు మాట్లాడుతూ ఏడు రోజులు గా మిర్యాలవారి వీధిలో మట్టి గణపతి విశేషా పూజలు అందుకుంటు ప్రతీ రోజు స్వామి వారి మండపం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామనీ, అదే విధంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి ప్రజలందరు ఐక్యమత్యంతో భక్తి శ్రద్ధలతో ఈ చవితి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదనీ, అలాగే ఈ సంవత్సరం కూడా ఇదే తరహాలో చిన్న పెద్దలతో ఇక్కడ చవితి కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నాము అని తెలిపారు..ఈ కార్యక్రమం లో ఓలేటి చంద్రశేఖరావు. మిర్యాలశేషగిరి. కిషోర్ బ్రదర్. గొళ్ళ శ్రీధర్. మిర్యాల రాజు. నిడుమోలు సాయినాథ్. మందరపు ప్రకాష్. ఏ. మురళి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి పోలేరమ్మ ను దర్శించుకున్న ఆకుపాటి




**కనిగిరి సెప్టెంబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రెండవ ఎంపిటిసి సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బుధవారం ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన కామేపల్లి పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఆకు పాటి వెంకటేష్ మిత్ర బృందాన్ని ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకు పాటి వెంకటేష్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనంతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని పేర్కొన్నారు.

## డి మార్ట్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చెల్లించాలి- కుంచే నాని



**మచిలీపట్నం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం నగరంలోని డిమార్ట్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి మార్కెట్ ఫీజు చెల్లించాలని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట గురునాథ్ దుర్గా ప్రసాద్ (నాని బాబు ) డి మార్ట్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ఆయన నగరంలోని డి మార్ట్ ను పరిశీలించి డిమార్ట్ యాజమాన్యంతో మాట్లాడారు. మార్కెట్ కమిటీ గన్నవరం నకు మార్కెట్ ఫీజు ఏ విధంగా చెల్లిస్తున్నారో అదేవిధంగా మచిలీపట్నం మార్కెట్ కమిటీ వారికి కూడా మార్కెట్ ఫీజు చెల్లించవలసిందిగా చైర్మన్ యాజమాన్యాన్ని కోరారు. దీంతో స్థానిక డి మార్ట్ యాజమాన్యం వారు సానుకూలంగా స్పందించి వారి పై స్థాయి యాజమాన్యంకు తెలియజేస్తామని చెప్పారు. ఈ పర్యటనలో చైర్మన్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి వి భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విస్సన్నపేట రైతు బజార్ ఏర్పాటుకు తొలి అడుగు



**విస్సన్నపేట సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో రైతన్నల చిరకాల స్వప్నం అయిన రైతు బజారు ఏర్పాటుకు తొలి అడుగు పడిందనే చెప్పాలి. విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబును తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తో పాటు తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మాట్లాడినట్లు మీడియాకు తెలియజేశారు.

## గణేష్ లడ్డూలకు వేలం పాటల పోటీలు...



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు బాల వినాయక కమిటీ వారు నవరాత్రుల్లో స్వామివారి సన్నిధిలోని లడ్డూ ప్రసాదాలను మంగళవారం వేలం పాటలు నిర్వహించారు. కూజా ఆకారంలో ఉన్న 5కిలోల లడ్డూను రూ.6వేలకు నందు పొందారు. ఆ తర్వాత లడ్డూ ప్రసాదాల వేలం పాటల్లో పోటాపోటీగా భక్తులు దాదాపు 6లడ్డూలను పాడి తమ సొంతం చేసుకుని స్వామివారి పట్ల వారి భక్తి భావాన్ని చాటుకున్నారు. శ్రీ లక్ష్మీ మోటార్స్ అధినేత సిహెచ్.ఉపేంద్ర, స్వాతి దంపతులు, ఆయికా రమాదేవి, పవన్ చైతన్య, సూరిబాబు, ఆంజనేయులు, మహాలక్ష్మి దంపతులు, దుర్గ, మహేష్, బాలయ్య, అజయ్, నందు, భువన, భాను, నాగపోతారావు, మోహన్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 10వ డివిజన్ సుకర్లాబాద్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొస్నా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం డివిజన్లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ ప్రజలకు కొస్నా మురళి కృష్ణతో కేక్ కట్ చేసి ఆయన చేతు మీదుగా మిఠాయిలు పంపిణీ చేశారు. కొస్నా మురళీకృష్ణ మచిలీపట్నం పోర్టుకు, కొస్నా రహదారికి అనేక ఉద్యమాలు చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన పుట్టినరోజు వేడుకలు డివిజన్ ప్రజల మధ్య నిర్వహించడం పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వంకా వెంకటేశ్వరరావు, జనసేన 10 డివిజన్ ఇంచార్జ్ మహమ్మద్ బాషి, రాజేష్, లక్ష్మి ,బుజ్జి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులపై ప్రతి శుక్రవారం డయల్ యువర్ కలెక్టర్

- ఉదయం 8.30 గం. నుంచి 10.30 గం. వరకు ప్రత్యేక కార్యక్రమం
- 91549 70454 నంబరుకు కాల్ చేసి సమస్యలు చెప్పొచ్చు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, **సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో ఖరీఫ్ – 2025 సీజన్‌కు సంబంధించి ఎరువుల సరఫరాపై సమస్యలు, ఫిర్యాదులతో పాటు సలహాలు, సూచనలు అందించేందుకు ప్రతి శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు క్షేమం, సంక్షేమమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి నిరంతర మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందిస్తోందని.. జిల్లాలో అవసరాల మేరకు సమృద్ధిగా ఎరువులు ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియాపై అపోహలు నమ్మవద్దని, క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఎరువుల సరఫరాకు కృషిచేస్తోందన్నారు. అందుబాటులో ఉన్న ఎరువులు, పంపిణీ ఏర్పాట్లు, వరికి ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి సమాచారాన్ని తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదులు, సమస్యలను 91549 70454 నంబర్‌కు ఫోన్‌చేసి నేరుగా కలెక్టర్‌కు తెలియజేయవచ్చన్నారు. రైతులతో పాటు డీలర్లు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు.. ఇలా ఎవరైనా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ప్రకృతి సేద్యంలో జిల్లాను నెం.1గా నిలబెట్టాలి

- విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- సచివాలయం యూనిట్‌గా జీవామృతాలపై అవగాహన పెంచాలి
- సాగు ఖర్చులు తగ్గి.. అన్నదాతకు ఆదాయాలు పెరగాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలని, శాస్త్రీయ ఆధారాలతో అపోహలను తొలగించి, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రకృతి సాగు దిశగా చేయిపట్టి నడిపించాలని, ఇందుకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్), నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)పై బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామ సచివాలయం యూనిట్‌గా ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ఘన, ద్రవ జీవామృతాల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి సేద్య విధానాలు నేలసారం తగ్గకుండా. పంటకు సత్తువనిస్తాయని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయన్నారు. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులనూ తట్టుకునే సామర్థ్యం ఈ విధానాల పంటలకు ఉంటుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఫ్ విజయకుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, వాతావరణ స్థితిస్థాపకతలకు అనుగుణంగా రైతులకు ఖర్చు తగ్గించి నికరాదాయం పెంచే విధంగా ప్రకృతి సేద్య విధానాలతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్ఎంఎన్ఎఫ్ అనేది కేంద్ర ప్రాయోజిత పథకమని.. ఇది వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తోందని.. దీనిద్వారా శాస్త్రీయంగా నిర్ధారించిన పద్ధతులను ఉపయోగించి సుస్థిరత, వాతావరణ అనుకూలిత, సురక్షిత ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. జిల్లాస్థాయిలో ప్రస్తుతం 149 వీవోలు పనిచేస్తున్నాయని.. వీటిలో 94 వీవోలను ఎన్ఎంఎన్ఎఫ్ కింద తీసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, కేవీకేలు, విశ్వవిద్యాలయాలు, కృషి సఖీస్ తదితరాలు భాగస్వాములుగా ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి ప్రకృతి వ్యవసాయం – వివిధ పంటల్లో పురుగులు/తెగుళ్ల యాజమాన్య దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. హనుమంతరావు, ఏటీఎంఏ ఏడీ టి.మాధవీలత, కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎం.రవికిశోర్, ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ టీమ్ లీడర్ సీహెచ్ చంద్రశేఖర్, ఆర్.అరుణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి మేళ, మరియు మదర్ వర్క్ షాప్ అవగాహన కార్యక్రమం...





**జవహర్ నగర్, సెప్టెంబర్ 03:(వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం అంగన్వాడిలో సూపర్వైజర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఐ సి డి ఎస్ ఆల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీఓ సమక్షంలోప్రాతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అంగన్వాడి మేళ మరియు మదర్ వర్క్ షాప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ హెడ్ సునీత ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రాతం ఫౌండేషన్ అంగన్వాడి మేళ మదర్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న సునీత ఈ సందర్భంగా మాట్లాడుతూ
పుర ప్రాథమిక విద్య అభివృద్ధి చేయడం కొరకు అవగాహన కల్పించడం బాల బాలికలు శారీరకంగా ఎలా ఉండాలని పిల్లల తల్లిదండ్రులకు కబాడీ ఆటపాటలతో బెలూన్ గేమ్స్ మరియు డ్రాయింగ్స్ అగ్గిపుల్లలతో షేప్స్, చేయడం కథలు చెప్పడం ఇలాంటివన్నీ మదర్ వర్క్ షాప్ లో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కొరకు నేర్పించి ఆర్గనైజ్ చేయడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు నేర్చుకొని వాళ్ల పిల్లలకు కూడా ఇంట్లో నేర్పించాలని సదుద్దేశంతో ఈ యొక్క ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ టీచర్లు, మహేశ్వరి, హిమబిందు, వరలక్ష్మి, చైతన్య, తిమ్మప్ప, నవనీత, పాల్గొని ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అంగన్వాడి అనిత ఉపాధ్యాయురాలు సహాయ సహకారాలు అందించి జవహర్ నగర్ అంగన్వాడి బడిలో ఉన్న ఉపాధ్యాయురాలు, అంగన్వాడి ఆయామ్మలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనకు ప్రజల నుంచి అనూహ్య స్పందన

**● నగర ప్రజలను ఆకట్టుకుంటున్న స్టాల్స్ లో వస్త్రాలు ● 16 స్టాల్స్ ద్వారా తయారీ ధరలకే వస్త్రాల అమ్మకం ● హెల్ప్ వీవర్స్... సేవ్ వీవర్స్ అనేది మన నినాదం ● గత 8 రోజుల్లో రూ. కోటి 40 లక్షల ఆదాయం ●రేఖా రాణి, చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్**



**విజయవాడ, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వారం రోజుల క్రితం విజయవాడ నగరంలో ప్రారంభించిన గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన – 2025) కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి తెలిపారు. గత సోమవారం "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %–% 2025) ను శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఇండియన్ హ్యాండ్ మేడ్ తో తయారైన చేనేత మరియు హస్తకళల ప్రదర్శనను ప్రారంభించడం జరిగిందన్నారు.



నగరంలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %–% 2025) ను సీనియర్ ఐఏఎస్ అధికారులు కే. సునీత, సూర్య కుమారి, లావణ్య వేణి, డి. హరిత, ఏపీపీఎస్సీ చైర్మన్ అనురాధ లతో కలసి బుధవారం స్టాల్స్ ను పరిశీలించి, కొనుగోళ్లు చేశారు. అదేవిధంగా కొనుగోళ్లు ఏ విధంగా ఉంటున్నాయో స్టాల్స్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి మాట్లాడుతూ నేతన్నలు చేతితో తయారు చేసిన వస్త్రాలను ప్రజలు కొనుగోలు చేసి ఆదరించాల్సిన అవసరం మనందరి పై ఉందన్నారు.. చేనేత మరియు హస్తకళల ప్రదర్శన లో స్థానిక ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని, మన ప్రాచీన కళలను ఆదరించి అక్కున చేర్చుకునే విధానం మన సంస్కృతిలో ఒక భాగంగా ఉందన్నారు. దీనివలన మన కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు స్టాల్స్ లో వస్త్రాల అమ్మకాల ద్వారా కోటీ నలభై లక్షల ఆదాయం వచ్చిందన్నారు. చేనేతను ఆదరించటం మనందరి బాధ్యత అని అన్నారు. హెల్ప్ వీవర్స్... సేవ్ వీవర్స్ అనేది మన నినాదం అన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనలో అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉంచారని కమిషనర్ రేఖా రాణి పేర్కొన్నారు.

## నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్య నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు...



**కీసర, నాగారం, సెప్టెంబర్ 03:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డు హెచ్ఎంటి సూర్య నగర్ కాలనీ నూతనంగా ఏర్పడిన కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షులు రోడ్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలపై కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎంటి సూర్య నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ కోట రామి నాయుడు, జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజు, షేక్ గౌస్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికోన్నత విద్యార్థుల విజయం అభినందనీయం...



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత టెన్త్ విద్యార్థుల విజయం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందిన హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులను మంగళవారం ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ పాఠశాలను ఆదర్శంగా తీసుకుని మరి కొన్ని పాఠశాలలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా ఉపాధ్యాయులు కషి చేయాలని పిలుపునిచ్చారు. హైస్కూల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులు 74మంది ఉత్తీర్ణులు అయ్యారని.... వారిలో 71మందికి ఫస్ట్ క్లాస్ వచ్చినట్లు ఎమ్మెల్యే రాముకు హెచ్ఎమ్ జి.జగన్మోహనరావు తెలిపారు. పురిటిపాడుకు చెందిన గురువు ముక్కు సోమేశ్వరరావు తన శిష్యులు బాలికలతో కర్రసాము ప్రదర్శింపజేసి ఎమ్మెల్యే రాము నుంచి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావును సన్మానించారు. ఎంఈఓ గోపాలరావు, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, పి.వినయ్ కుమార్, సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్న సంతర్పణ చేసిన గుంజ శ్రీనివాసు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రామిక నగర్ (కొత్తగేటు) లో వినాయక చవితిని పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ (సుబ్బారావు కొట్టు ఏరియా)మరియు శివ గణేష్ యూత్ కమిటీ (ఒడియా క్యాంపు) వారు ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాలను స్థానిక కౌన్సిలర్ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.అనంతరం విగ్రహ కమిటీల వారిని అభినందించి ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి జంపాల శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్) నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తన కార్యాలయంలో అధ్యక్షులు గిరి, కార్యదర్శి డేవిడ్ లను దుస్సాలువ తో సత్కరించారు. జర్నలిస్టుల విలువను కాపాడుతూ సీనియర్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని, ఇదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఏవో భాష, సభ్యులు నాగరాజు, క్రాంతి,హఫీజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి హుండీ ఆదాయం 30,97,951/-



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 3 (వార్తప్రభ )** మండలం లోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. గడిచిన 107 రోజులకు గాను స్వామి వారి భక్తులు నుండి తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి హుండీ ఆదాయం 30,97,951 ( 30 లక్షల 97 వేల, 951) రూపాయలు వచ్చినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ షణ్ముగం, దేవస్థానం పాలక మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, నందిగామ టెంపుల్ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది.కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు, దేవాలయం సిబ్బంది, పలు భజన, సేవా బృందాలు, అర్చకులు పాల్గొన్నారు.

## కొనకంచి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 3(వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని కొనకంచి గ్రామము నందు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయఅధికారి, సుభారెడ్డి,పశు శాఖ సిబ్బంది, కొనకంచి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని ఆలయాభివద్ధికి రూ.55,116 విరాళం...



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పునర్నిర్మాణ పనులకు ముత్తిరెడ్డి మల్లేశ్వరరావు స్మారకార్ధం కుమారుడు శ్రీనివాసరరావు రూ.55,116 విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావుకు మంగళవారం అందించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్ వల్లభనేని కష్ణప్రసాద్(నాని), ఆలయ ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగల పనిపట్టిన చల్లపల్లి పోలీసులు

- చోరీ కేసును వారంలో ఛేదించిన పోలీసులు.
- చల్లవల్లి పోలీసలుకు రివార్డులు, ప్రశంసల వెల్లువ.



**చల్లపల్లి/అవనిగడ్డ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** పక్కింటి వారితో పాటు సొంత బంధువుల ఇళ్లలోనే దొంగతనాలు చేస్తున్న ఇంటి దొంగలను చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు నేతృత్వంలోని పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. ఈశ్వరుడికి సుబ్రహ్మణ్యేశ్వరుడు తోడైనట్లు సిఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై పిఎస్వి సుబ్రహ్మణ్యం బృందం దొంగతనం జరిగిన వారం రోజుల్లోనే నేరస్థులను పట్టుకుని వారి వద్ద నుంచి బంగారు నగలు, వెండి వస్తువులను రికవరీ చేశారు. చల్లపల్లి పోలీసులను ఎస్పీ ఆర్.గంగాధరరావు, అవనిగడ్డ డి.ఎస్.పి తాళ్లూరి విద్యశ్రీలు అభినందించి ప్రశంసలు కురిపించడంతోపాటు వారికి నగదు రివార్డులు అందజేశారు. ఈ మధ్యకాలంలో అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ ఆభరణాలు పట్టుకున్న కేసు ఇదే కావటం గమనార్హం.అధికార అనధికార ప్రముఖులతో పాటు సామాన్య ప్రజల ప్రశంసలను సైతం అందిపుచ్చుకున్న చల్లపల్లి పోలీసులు తమ శాఖ ఖ్యాతిని ఇనుమడింప చేశారని చెప్పవచ్చు.పోలీసుల పనితీరును పతాకస్థాయికి చేర్చిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... గత నెల 28వ తేదీన చల్లపల్లి నారాయణరావునగర్లో నర్రా ప్రభావతి ఇంటి తాళాలు బయట గ్రైండర్లో పెట్టి గుడికి వెళ్ళింది. తిరిగి వచ్చి చూసేసరికి బీరువాలోని 158 గ్రాముల నగదు, ఒక కేజీ వెండి వస్తువులు కనిపించకపోవటంతో అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సీఐ కె.ఈశ్వరరావు తనదైన కోణంలో విచారణ చేపట్టారు. ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం, ట్రైని ఎస్ఐ శ్రీలత, వీసీలు శివాజి, మనోహర్లతో కూడిన బృందాన్ని రంగంలోకి దించారు. ప్రభావతి ఇంటి పక్కన ఉంటున్న షేక్ రహంతున్నీసా, నజిబుల్లా దంపతులపై అనుమానం రావటంతో లోతుగా విచారణ జరిపారు. దీంతో తీగలాగితే డొంక కదిలినట్లు ఈ దొంగతనంతోపాటు గతంలో పెడనలో 204 గ్రాములు, పెనమలూరులో 254 గ్రాములు చోరీలు బయటకు లాగారు. ఇవన్నీ తామే చేసినట్లు అన్నీ బయటపెట్టడంతో వారిని మంగళవారం ఎస్పి ఎదుట ప్రవేశపెట్టారు. అతి తక్కువ సమయంలో దొంగలను పట్టుకోవటంతోపాటు సవాలుగా మారిన పెనమలూరు, పెడనలో చోరీకి గురైన నగలు, వెండి వస్తువులను కూడా రికవరీచేసినందుకు చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం, ట్రైనీ ఎస్ఐ శ్రీలత, పిసి సిహెచ్ శివాజి, ఈ.మనోహర్, మోపిదేవి ఎస్ఐ వైవివి సత్యనారాయణలను ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ఇచ్చారు. ఇంత తక్కువ సమయంలో కేసును ఛేదించిన చల్లపల్లి పోలీసులపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# పిఎసిఎస్ ల వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

**కోడూరు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని పలు పిఎసిఎస్ వద్ద బుధవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. ప్రస్తుతం వరి నాట్లు పూర్తి కావడంతో ఎరువుల ఆవశ్యకత వరి పంటకు అధికంగా ఉన్నది. కానీ తగినంత యూరియా ప్రైవేటు మార్కెట్లో అందుబాటులో లేకపోవడంతో పిఎసిఎస్ ల వద్ద ఒక యూరియా లోడు రాగానే ఇది అయిపోతే మరల దొరకదేమో అన్న ఆలోచనలతో రైతులు పిఎసిఎస్ ల వద్ద యూరియా ఎప్పుడు పంపిణీ చేస్తారా అంటూ పి ఏ సి ఎస్ ల తాళాలు అధికారులు తీయకముందే రైతులు పడికాపులు కాస్తున్నారు. పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చిన రైతులకు రెండు ఎకరాలకు ఒక కట్ట



యూరియా చొప్పున పంపిణీ చేస్తామని రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు..

# ఎరువుల దుకాణాదారులు భౌతిక నిల్వలను ఈ పోస్ లో సరిచేసుకోవాలి - కె.సిహెచ్ సూరిబాబు



**జి.కొండూరు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** ఎరువుల దుకాణాదారులు భౌతిక నిల్వలను తప్పనిసరిగా ఈ పోస్ లో సరిచేసుకోవాలని జి కొండూరు మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్ సూరిబాబు వెల్లడించారు.స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మండల పరిధిలోని ఎరువుల దుకాణదారులకు,ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) త్రిసభ్య కమిటీ సభ్యులు, సెక్రటరీలతో బుధవారం ఎరువుల సరఫరా తదితర అంశాల సమీక్ష పై సూరిబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూరియ ను యం ఆర్ పి కి మించి ఎక్కువ ధరకు విక్రయించకూడదని,బ్లాక్ మార్కెట్ చేయ కూడద ని సూచించారు.అలాగే జి.కొండూరు మండలంలో యూరియ స్టాకు ఉందని, రైతులకు యూరియ కొరత లేదన్నారు.మండలంలోని కవులూరు పిఏసిఎస్ లో 20 మెట్రిక్ టన్నులు, వెలగలేరు పిఏసిఎస్ లో 15 మెట్రిక్ టన్నులు, మన గ్రోమోర్ సెంటర్లో 15 మెట్రిక్ టన్నులు, వెల్లటూరు పిఏసిఎస్ లో 10 మెట్రిక్ టన్నులు యూరియ స్టాక్ ఉందని వ్యవసాయ అధికారి వెల్లడించారు. యూరియా లేదని రైతులు అధైర్య పడొద్దని, మండలానికి సరిపడా స్టాక్ వస్తుందని స్పష్టంచేశారు.

# ఎన్టీఆర్ కాలనీలో వినాయక అన్న ప్రసాద వితరణ



**విస్సన్నపేట,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో వినాయక నవరాత్రుల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో ఇందిరానగర్, తిరుపతమ్మ గుడి వీధి, గ్రామపంచాయతీ రోడ్డు తదితర ప్రాంతాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు వేలాదిమంది పాల్గొన్నారు.

# 3.10 కోట్ల కరెన్సీ అలంకరణలో వాసవి మార్కెట్ గణేష్ మహారాజ్

- వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ






**నందిగామ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక వాసవి మార్కెట్లో ఏర్పాటు చేసిన చవితి మండపంలో కొలువైన గణేష్ మహారాజ్ కి బుధవారం మూడు కోట్ల పది లక్షల రూపాయల కరెన్సీ తో భక్తులు అలంకరించి స్వామివారిని దర్శించుకున్నారు. గత 43 సంవత్సరాలుగా స్థానిక వాసవి మార్కెట్లో గణపతి ఉత్సవాలు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిదే. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఎన్నో ప్రత్యేక అలంకరణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో,భారీ అన్న ప్రసాద వితరణతో వాసవి మార్కెట్ గణపతి మహారాజ్ తన ప్రత్యేకతలను నిలుపుకుంటున్నాడు. వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పట్టణంలోని ప్రతి ఒక్క గణపయ్య భక్తులు ఈ భారీ అన్న ప్రసాద వితరణలో భాగస్వాములై భక్తులకు తగిన సేవలు అందించడంతో పాటు స్వామివారికి నిత్యం ప్రత్యేక పూజలు జరిపారు. నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఏచూరి శ్రీరామకృష్ణ తదితర కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# పెద చందాలలో పోషకాహార వారోత్సవాలు..



**కృత్తివెన్ను,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలో కృత్తివెన్ను మండలం గరిసిపూడి పంచాయతీ లోపెద చందాల అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎం సముద్ర వేణి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించరు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు గ్రామంలోని తల్లులు హెల్త్ డిపార్ట్మెంట్ ఎమ్ ఎల్ హెచ్ ఏ ఎన్ఎమ్స్ ఆశలు గ్రామస్తులు పాల్గొన్నారు....

# చెరుకుమిల్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం...



**కృత్తివెన్ను,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి ఎండపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతుల వరి పొలాలు సందర్శించారు ఆకు ముడత పురుగు తొలి దశలో ఉంది ప్రస్తుతానికి ఎటువంటి పురుగుమందులు పిచికారి అవసరం లేదు అని సూచించారు , ముంపుకు గురైన వరి పొలాల్లో నీటిని పూర్తిగా తీసివేసి 20 కిలోలు యూరియా ం 20 కిలోల పటాస్ ఎరువులు వాడాలని సూచించారు, రైతులు తమ గ్రామంలో యూరియా అందించాలి అని అడిగారు త్వరలోనే ఇస్తామని మండల వ్యవసాయ అధికారి పీ మాధురి కిరణ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు మహేష్ బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఉద్యాన పంటలతో రైతుల ఇంట సిరులు

-అన్నదాతల జీవన ప్రమాణాల మెరుగు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ/చందర్లపాడు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు సుస్థిర ఆదాయాలు లభిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామ రైతు నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం కింద ఎకరా విస్తీర్ణంలో వేసిన తైవాన్ జామ తోటను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సందర్శించారు. మొత్తం 444 మొక్కలు వేయగా పథకం కింద మొదటి ఏడాది రూ. 1,26,110, రెండో ఏడాది రూ. 60,707, మూడో ఏడాది రూ. 64,407 మొత్తం రూ. 2.51 లక్షల సాయం అందుతుంది. గుంతలు తవ్వేందుకు మార్కింగ్ చేసింది మొదలు మొక్కల కొనుగోలుకు, రవాణాకు, నాటడానికి, సంరక్షణకు ఇలా వివిధ పనులకు ఆర్థిక సహాయం అందుతుంది.ఉపాధి పథకం ద్వారా ఈ పంట వేసినందుకు చాలా ఆనందంగా ఉందని రెండో ఏడాది నుంచి ఆదాయం రావడం మొదలవుతుందని, ఏడాదికి రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని స్వర్ణాంధ్ర సాధనకు వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏలో ప్రగతి కీలకమని, ఈ నేపథ్యంలో ఉద్యాన పంటలతో పాటు పశు పోషణను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా దాదాపు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా సలహాలు సూచనలు అందించడంతో పాటు అన్ని విధాలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. అగ్రి టెక్పైనా అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం

**అమలాపురం,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు లాంఛనముగా ప్రారంభించారు. డి ఎన్ శెట్టి,డి వి రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక భవనం ను తాత్కాలికంగా తీసుకొని ఒక ఆఫీసు రూమ్ ను, ఒక కంప్యూటర్ లాబ్ ను, మూడు క్లాస్ రూమ్స్ ను శాసన సభ్యులు ఆనంద రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కళాశాల అధ్యాపకులు డా ఏం. బాల స్వామి ఆహ్వానం పలుకగా కళాశాల ప్రిన్సిపాల్ డా వి నరసింహ స్వామి అధ్యక్షత వహించిన సభలో ప్రస్తుతం ఈ కళాశాల లో మూడు డిగ్రీ కోర్సులు ఉన్నాయని, అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి మరో మూడు కోర్సులు వస్తాయని, అనుభవం గల అధ్యాపకులు ఈ కళాశాలలో బోధిస్తున్నారని ప్రిన్సిపాల్ నరసింహ స్వామి చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అయితాబత్తుల ఆనంద రావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో ఈ ప్రాంత సమస్యలు వివరించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవసరం ఎంతైనా ఉందని చెప్పినపుడు వెంటనే ఎంఆర్ టి రిపోర్టు సమర్పించి కార్యరూపం దాల్చడానికి తోడ్పడ్డారని చెప్పారు. ప్రస్తుతం పేరూరు కౌశిక వంతెన సమీపం హైవే రోడ్ ప్రక్కన స్థలం సేకరించామని, రెండు కోట్ల రూపాయల నిధులు కలెక్టర్ డా ఆర్ మహేష్ కుమార్ సహకారం తో తదితర చమురు సంస్థల నుండి సేకరించామని తెలిపారు.త్వరలోనే భవనాలకు శంకుస్థాపన చేసి వచ్చే విద్యా సంవత్సరానికి పక్కా తరగతి గదులు అందిస్తామని చెప్పారు. డి సీ ఎం ఎస్ చైర్మన్ మాట్లాడుతూ పేరూరులో ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని చెప్పారు. ట్రేడ్



అండ్ కామర్స్ సభ్యులు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ఎంతో కాలం తర్వాత ఈ ప్రాంతానికి మొదటి సారిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావడం పేద మధ్య తరగతి విద్యార్థులు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య పొందటానికి అవకాశం వచ్చినందుకు ఆనంద రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర నాయకులు మెట్ల రమణ బాబు, మార్కెటింగ్ కమిటీ ఛైర్పర్సన్ అధికారి జయలక్ష్మి, పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్, స్థల దాతలు దొమ్మేటి శ్యామ్ ప్రకాష్, బొర్రా ఈశ్వర రావు, మంతా ఫణి కుమార్, పేరూరు ఎంపీటీసీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఎన్. విజయ కుమారి, వైస్ ప్రిన్సిపాల్ పీ కరుణశ్రీ, అధ్యాపకులు డా. ఏం.బాల స్వామి, డా బి.ఆశీష్ బాబు, పి. శేఖర్, సీనియర్ అసిస్టెంట్ తోట మురళీ కృష్ణ, కరుణ,దుర్గా ప్రసాద్,శివ ప్రసాద్, రాంబాబు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘంటశాల జలదీశ్వరస్వామి సేవలో బొబ్బా గోవర్ధన్





**ఘంటసాల/అవనిగడ్డ,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పర్యటనలో భాగంగా, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఘంటశాల మండల డీసీ కమిటీ చైర్మన్ ఐనంపూడి.భాను ప్రకాష్ ఆహ్వానం మేరకు , ఘంటశాల లో వేంచేసియున్న శ్రీ జలదీశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదుపరి వినాయకచవితి అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బా.గోవర్ధన్ ను ఆలయ కమిటి ప్రతినిధులు జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి.రామకృష్ణ , రవికుమార్ బండి. పరాత్పరరావు , శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని.రవిప్రసాద్ , పాటిబండ్ల.నరేష్ , దిరిసం.బాలకోటయ్య , సోలెం.శ్రీను , సుగుణ. పవన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# పిఏసీఎస్ చైర్మన్ గా అత్తు లూరి అచ్యుతరావు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామ పి.ఎ.సీ.ఎస్. చైర్ పర్సన్ గా మరియు మెంబర్లుగా ఎన్నికైనటువంటి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 5,శుక్రవారం ఉదయం 10:00 గంటలకు అనిగండ్లపాడు పి.ఎ.సీ.ఎస్ కార్యాలయంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా కె డీసీసీ చైర్మన్ నెట్టెం.రఘురామ్ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆశీస్సులతో మన అనిగండ్లపాడు పి ఎ సీ ఎస్ అధ్యక్షులుగా అత్తులూరి అచ్యుతరావు మరియు మెంబర్లుగా కేతం భాస్కర్ రావు మరియు దోసపాటి వెంకట్రామ, నియమించడం జరిగినది,కావున వారి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనిగండ్లపాడు సోసైటీ కార్యాలయం నందు నిర్వహించబడును,కావున గ్రామ తెలుగుదేశం, జనసేన, బిజెపి,పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము అన్ని తెలుగుదేశం పార్టీ అనిగండ్లపాడు వారు తెలిపారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన సంపూర్ణ అభియాన్ సత్కార్ కు ప్రశంస




**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం పరిధిలోని గ్రామాలలో సంపూర్ణ అభియాన్ సత్కార్ కార్యక్రమం జరిగింది. చిల్లకల్లు సిడిపిఓ బి సరళ కి గోల్డ్ మెడల్, యాస్పిరేషనల్ బ్లాక్ విజన్ 2047 లో భాగంగా పెనుగంచిప్రోలు మండలంలో గర్భిణీ, బాలింతలు ,ఏడు నెలల నుంచి మూడు సంవత్సరముల లోపు పిల్లల టి హెచ్ ఆర్, పిల్లల బరువులు ఎత్తులు, మౌలిక సదుపాయాలు అన్నియు 100% సాధించినందుకు గాను తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడలో సంపూర్ణత అభియాన్ సత్కార్ కార్యక్రమం ఏ సి డి పి ఓ జి సత్యవతి గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఉషారాణి మరియు పెనుగంచిప్రోలు మండల లో ఉన్న 54 కార్యకర్తలకు సంపూర్ణ అభియాన్ సత్కార కార్యక్రమం జరిగినది. అలాగే చిల్లకల్లు ప్రాజెక్టులోని పెనుగంచిప్రోలు మండలం గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా పని చేయుచున్న జి ఉషారాణి సిడిపిఓ గా ప్రమోషన్ తో కందుకూరు ప్రాజెక్టుకి వెళ్ళారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**కోడూరు,సెప్టెంబరు 3 (వార్తాప్రభ) :** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు తెలిపారు. మంగళవారం కోడూరు రైతు సేవ కేంద్రం వద్ద కోడూరు మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ అధ్యక్షతన పిఎసిఎస్ సెక్రటరీలకు, ఎరువుల షాపుల యజమానులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వి కొత్తపాలెం, విశ్వనాథపల్లి, బడేవారిపాలెం, సాలెం పాలెం, లింగారెడ్డి పాలెం, ఉల్లిపాలెం పిఎసిఎస్ లకు,కోడూరు గ్రోమోర్ కేంద్రానికి వంద టన్నుల యూరియా వచ్చినట్టు తెలిపారు. బుధవారం ఎమ్మార్పీ రూ 266.50/-కు పోలీస్, రెవెన్యూ అగ్రికల్చర్, సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ప్రవేటు ఎరువులు షాపుల యజమానులు పురుగుమందులు ఎరువులు విక్రయించిన యెడల వారి యొక్క లైసెన్సులో రద్దు చేస్తా మన్నారు. రైతులు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని తెలిపారు. అవనిగడ్డ సిఐ యువకుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188